

వేసవిలో పశుసంరక్షణ ముఖ్యం

◆ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి

◆ సత్యసాయి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్



జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

"రైతులు వ్యవసాయం తరువాత అత్యంత ప్రాధాన్యత ఇచ్చేది పాడి సంపద పైనే. గ్రామాల్లో ఎక్కువగా పాడి పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. వేసవికాలంలో పశువులు, గేదెలు, గొర్రెలు మేకల సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు పాటించి కాపాడుకోవాలి. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మేత మేపడానికి ఉదయం 11 గంటల వరకు, తరువాత సాయంత్రం వేళ మాత్రమే బయటకు తీసుకెళ్లాలి. మూగజీవాల పెంపకంపై వేసవిలో పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించాలి". అని శ్రీ సత్యసాయి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్ పేర్కొన్నారు. ప్రజాశక్తి ముఖాముఖిలో మూగజీవాల పోషణపై పలు విషయాలను తెలియజేశారు.

ప్రశ్న:జిల్లాలో ఎన్ని పశు వైద్యశాలలు ఉన్నాయి? వాటి వివరాలు తెలపండి?

ఎడి: జిల్లాలో మూడు డివిజన్లలో 15 ప్రాంతీయ పశు వైద్యశాలలు, 23 గ్రామీణ పశు వైద్యశాలలు ఉన్నాయి. ఇవిగాక 412 రైతుభరోసా కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలోనే వైద్య సేవలు అందుతున్నాయి. 13 సంచార వైద్యశాలలు పనిచేస్తున్నాయి. అత్యవసరం అనుకున్నప్పుడు 1962 కాల్ సెంటర్‌కు ఫోన్ చేస్తే వెంటనే గ్రామానికి వెళ్లి వైద్యం అందిస్తారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఈ సంచార వైద్య వాహన సేవలు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: జిల్లాలో పశువులు, చిన్న జీవాలు ఎన్ని ఉన్నాయో వివరిస్తారా?

ఎడి: జిల్లాలో ఆవులు, ఎద్దులు కలసి 2.60 లక్షలు, గేదెలు 0.82లక్షలు ఉన్నాయి. ఇవికాగ గొర్రెలు, మేకలు ఉన్నాయి.



ప్ర: వేసవిలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

ఎడి: వేసవి కాలంలో మూగజీవాలు పలు వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పశువులు వడదెబ్బకు గురికాకుండా మేతకు ఉదయం 11 గంటల లోపు తరువాత సాయంత్రం పూట తీసుకెళ్లాలి. చల్లటి వాతావరణంలో వాటిని ఉంచేలా చర్యలు తీసుకోవలి. ఎప్పటికప్పుడు నీటిని తాపించాలి. వడదెబ్బకు గురైందన్న సంకేతాలు తెలియగానే వెంటనే గ్రామీణ వైద్య శాఖల లేదా ఆర్‌బికెల్లోని అధికారులను స్పంప్రదించి తగిన వైద్యం అందించాలి.

ప్రశ్న:పాడి పశువులకు ప్రభుత్వం నుంచి అందించే దాణా వివరాలు తెలపండి.?

ఎడి: జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 100 మెట్రిక్ టన్నులు గడ్డి, జొన్నలు సరఫరా చేసాం. ఇందులో 75 శాతం సబ్సిడీతో వీటిని అందిస్తున్నాం. పశు గ్రాసం కొరత లేకుండా గడ్డి విత్తనాలతో తీసుకుని గ్రాసం పెంచుకోవచ్చు.

ప్రశ్న:- పాడి రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

ఎడి : పశుసంవర్ధక శాఖ చేపడుతున్న హెల్త్ క్యాంపులలో పాల్గొని రైతులు పశు పోషణ, దిగుబడులు గురించి అవగాహన పెంచుకోవాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారా విజ్ఞాన బడులు కార్యక్రమంలో పాల్గొని తగిన సలహాలు సూచనలు పాటిస్తే పాడి సంపదను మరింత వద్ధి చేసుకోవచ్చు.

ప్రశ్న: జిల్లా పశుసంవర్ధక శాఖలో సిబ్బంది, మందుల కొరత ఏమైనా ఉందా.?

ఎడి : జిల్లా వ్యాప్తంగా 72 మంది శాస్త్ర సహాయకులు ఉండాల్సి ఉండగా 32 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 60 మంది కాంపౌండర్లకు గానూ 15 మందే ఉన్నారు. మందుల కొరత ఏమీ లేదు. తగిన టీకాలు, మందులు సరిపడా సరఫరా జరుగుతోంది. సిబ్బంది కొరతపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

‘నువ్వే దొంగ’..!





◆ తాడిపత్రిలో తాజా, మాజీ ఎమ్మెల్యేల మధ్య డీజిల్ యుద్ధం

◆ మున్సిపాల్టీలో డీజిల్ వినియోగంపై పరస్పరం దూషణలు

◆ నువ్వు దొంగంటే.. నువ్వే దొంగని విమర్శలు



రాజకీయ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన తాడిపత్రిలో దాని వేడి తగ్గడం లేదు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తూనే ఉంది. ప్రతి నిత్యం ఏదో ఒక విషయంపై ఈ ఇద్దరు నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా మున్సిపాల్టీలో డీజిల్ వినియోగంపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ‘నువ్వు దొంగంటే... కాదుకాదు నువ్వే దొంగ’ అంటూ మాటాల దాడి చేసుకుంటున్నారు. డీజిల్ వినియోగంపై గత, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరిగిన వినియోగంపై పట్టణంలో ఫ్లెక్సీలు వేయించుకుని మరీ విమర్శలు చేసుకుంటున్నారు.

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి పురపాలక సంఘం పరిధిలో మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య గత నాలుగుళ్లగా ఎదోరూపంలో మాటలదాడి జరుగుతోంది. ప్రస్తుత ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మున్సిపాల్టీలో మూడు సంవత్సరాలు డీజిల్ వినియోగం, ప్రస్తుతం ఎమ్మెల్యే పెద్దారెడ్డి హయాంలో మూడు సంవత్సరాల్లో డీజిల్ వినియోగాన్ని చూపుతూ ఎన్ని లీటర్లు వినియోగించారు.? దీనికి ఎంత డబ్బులు ఖర్చు చేశారు..? అన్న విషయాలను తెలియజేస్తే తాడిపత్రిలో రెండు రోజుల క్రితం ఫ్లెక్సీలు వెలిశాయి. ఈ లెక్కలను చూసి ఎవరు దొంగలో తెల్చుకోవాలంటూ అందులో ప్రజలను కోరారు. తాడిపత్రి నియోజక వర్గంలో నాలుగు దశాబ్దాల పాటు అధికారంలో ఉండి తాడిపత్రి పురపాలక సంఘాన్ని అన్ని విధాల అభివద్ధి చేయడంలో జెసి.ప్రబాకర్‌రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. తాడిపత్రి మున్సిపాల్టీకి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకతను తీసుకొచ్చారు. 2019 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగన్ గాలివీయడం, తాడిపత్రి నియోజకవర్గంలో ఉన్న వ్యక్తిగత సంబంధాల కారణంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పటి నుంచి ఆయన కూడా తాడిపత్రిలో తన మార్క్ అభివృద్ధి చూపించే ప్రయత్నం చేశారు. పురపాలక సంఘంపై ఎమ్మెల్యే ప్రత్యేక దష్టి సారించి ప్రజల మన్ననలు పొందే ప్రయత్నం చేశారు. అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీలను వైసిపి కైవసం చేసుకుంది. ఒక్కతాడిపత్రిలో మాత్రం తెలుగు దేశం పార్టీ సిపిఐ కలిసి ఛైర్మన్ పీఠాన్ని దక్కించు కుంది. ఛైర్మన్‌గా జెసి.ప్రభాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

ఆరోపణలు... ప్రత్యారోపణలు..

రాష్ట్రంలో అధికారంలో వైసిపి ఉండడం, తాడిపత్రి మున్సిపాల్టీలో ఛైర్మన్‌గా టిడిపి అభ్యర్థి జెసి.ప్రభాకర్‌రెడ్డి ఉండడంతో ఇక్కడ రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. పురపాలక సంఘంపై పట్టు కోసం అటు ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఇటు ఎమ్మెల్యే పెద్దారెడ్డిలు ఇద్దరూ తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఇద్దరు నేతలూ అధికారులపైనా ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ ఇద్దరి నేతల ఒత్తిళ్ల మధ్య తాడిపత్రి మున్సిపాల్టీలో విధులు నిర్వహించడానికి కమిషనర్లు ఎవరూ ఆసక్తి చూపలేదు. ఇక్కడి నేతల మధ్య ఒత్తిడి తట్టుకోలేక కమిషనర్లు వరుసగా బదిలీపై వెళ్లారు. ఏ అధికారీ ముందుకు రాలేని పరిస్థితుల్లో ఎక్కువ శాతం ఇన్‌ఛార్జిలతోనే పాలన సాగించారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు, ప్రతి విమర్శలు జరిగాయి. పట్టణ అభివృద్ధిపై ఎజెండాలోని అంశాలను చర్చించకుండా మొక్కుబడిగా సమావేశాలు ముగుస్తూ వచ్చాయి. కమిషనర్ పాలకవర్గానికి సహకరించకుండా అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నారని ఛైర్మన్ వర్గం కౌన్సిలర్లు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. మున్సిపాలిటీలో మిగులు నిధులు రూ.17 కోట్లను కొల్లగొట్టారని జెసి.ప్రభాకర్‌రెడ్డి పలుమార్లు ఘాటు విమర్శలు చేశారు. గత వారంలో ఏకంగా కమిషనర్ తీరును తప్పుబడుతూ నిరసనకు దిగారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో బహిరంగ స్నానం చేస్తూ నిరవధిక నిరసనలు తెలిపారు. ఎమ్మెల్యే తన సొంతానికి మున్సిపాలిటీ డీజిల్‌ను వినియోగించుకుంటున్నారని ఆరోపణలు చేశారు.

డీజిల్‌పై ఫ్లెక్సీల ఏర్పాటు

డీజిల్ వినియోగంపై ప్రభాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై వైసిపి నేతలూ స్పందించారు. మున్సిపాలిటీ డీజిల్ వినియోగం 2019 సంవత్సరం ముందు ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎంత వినియోగించారు.? 2019 సంవత్సరం అనంతరం ఎమ్మెల్యే పెద్దారెడ్డి హయాంలో ఎంత వినియోగించారు.? ఎంత ఖర్చు అయ్యింది..? అన్న వివరాలను తెలియజేస్తూ పట్టణంలో ఆదివారం నాడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను చూసిన ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే గజదొంగని, తాను ప్రజల మనసులు దొంగలించిన దొంగనంటూ తెలియజేశారు. ఇలా టిడిపి, వైసిపి నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. నేతల మధ్య ఆధిపత్యపోరుతో పురపాలక సంఘం నుంచి సేవలు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు పడుతున్నామనే వాదన ప్రజల నుంచి విన్పిస్తోంది. నేతలు ఇలాంటి ఆరోపణలు మాని మున్సిపాల్టీ, ప్రజల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్

కార్మిక దీక్షాదినాన్ని జయప్రదం చేయండి

నేడు అనంతలో భారీ బహిరంగ సభ

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కార్మిక హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోరుతూ ఆదివారం నిర్వహించనున్న మేడే కార్మిక దీక్షాదినాన్ని కార్మికులందరూ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మేడే 137వ కార్మిక దినోత్సవాన్ని పురష్కరించుకుని సిఐటియు ఆధ్వర్యంలో నేడు నగరంలో గొప్ప కార్మిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కృష్ణ కళామందిర్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లావ్యాప్తంగా సిఐటియు జెండాలు ఎగురవేసి ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 1886 అమెరికా చికాగో నగరం హే మార్కెట్ వద్ద జరిగిన పోరాటంతోనే 8 గంటల పని దినం సాధ్యమైందని తెలిపారు. ఈ పోరాటంలో మృతి చెందిన కార్మికులందరికీ ముందుగా నివాళు లర్పించనున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలను ఎండగట్టేందుకు సంసిద్ధం కావడానికి మేడేలో ప్రతిజ్ఞ చేద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగులకు, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ ప్రభుత్వాలను నిలదీసి హక్కులు సాధించుకోవడానికి ఐక్య పోరాటాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమాదేవి, శకుంతల, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా, మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, సభ్యులు శ్రీనివాసులు, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి మన్నీల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



శ్రమజీవుల హక్కుల పోరాటమే..!

నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు

ప్రజాశక్తి- అనంతపురం

సమాజాభివృద్ధిలో కార్మికులు, కర్షకులు, శ్రామికుల సేవలు కీలకం. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే వారి పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి కార్మికులు నేడు అభద్రత భావంతో జీవనం సాగిస్తున్నారు. వెట్టిచాకిరీ, వివక్ష నేటికీ కొనసాగుతోంది. న్యాయమైన హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితిని కార్మికులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదు. అమెరికాలోని చికాగోలో పని గంటల విధానం అమలు చేయాలని కోరుతూ కార్మికులు బలిదానం చేశారు. ఆ కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా మే 1తేదీన మేడేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. నేడు 134వ మేడేను జరుపుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసుకున్నారు. సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వాడవాడలా మేడే జెండాలను ఎగురవేయనున్నారు. రాబోవు రోజుల్లో కార్మికుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి నినానంతో కార్మికలోకం మేడే సాక్షిగా నినదించనుంది.

తూతూ మంత్రంగా భూసర్వే

పరిష్కారానికి నోచుకోని సమస్యలు.. రైతుల పెదవివిరుపు..

ప్రజాశక్తి-బొమ్మనహాళ్

మండల పరిధిలోని నాలుగు రెవెన్యూ గ్రామాల్లో మొదటి విడతలో చేసిన భూ సర్వే తూతూ మంత్రంగా పూర్తి చేశారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మండలంలోని బండూరు, ఉద్దేహాల్, ఉంతకల్, కొలగానహల్లి గ్రామాల్లో భూ సర్వే చేసినా రైతుల సమస్యలు ఏమాత్రం పరిష్కారానికి నోచుకోలేదన్న భావన రైతుల్లో నెలకొంది. పొలాలకు వెళ్లే దారులు, రైతుల మధ్య విభేదాలు, ఆన్‌లైన్లో ఎక్కువ, తక్కువ కొలతలను సరి చేయకుండా, అధికారులు కేవలం పొలాల మధ్య సరిహద్దు రాళ్లు నాటి వెళ్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. డ్రోన్ కెమెరా ప్రకారం రికార్డు నమోదు చేయకుండా సర్వే ఎలా చేస్తారని పేర్కొంటున్నారు. పాసు పుస్తకంలో ఉన్న దాని కంటే క్షేత్రస్థాయిలో భూమి తక్కువ ఉన్న, బలవంతులైన రైతులు ఆ భూమిని కబ్జా చేసిన రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని బాధితులు పేర్కొంటున్నారు. ఇరుపక్షాలు గట్టిగా ఉన్నచోట గ్రూపుగా ఏర్పాటు చేసి నాలుగు హద్దులు చూపించి వెళ్లారు. ఈ భూములను రైతులు మళ్లీ సబ్ డివిజన్ చేసుకోవాలంటే గొడవ పడాలి లేదా కోర్టును ఆశ్రయించాల్సి వస్తుంది. అధికారులు గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు




పొలాల వద్ద వేసిన సర్వే రాళ్లు

అనుకుంటే కొత్త సమస్యలను సష్టించి వెళ్లారని కొందరు రైతులు వాపోతున్నారు. భూమి ఉన్నా ఆన్‌లైన్‌లో నమోదుకాకపోవడం, ఆన్‌లైన్‌లో చూపిస్తున్నా భూమి ఎక్కడుందో తెలియకపోవడం, భూమి ఒక చోట ఉంటే ఆన్‌లైన్‌లో ఇంకో నంబరు బీ లెటర్‌లో చూపించడం, తదితర సమస్యలు ఉన్న రైతులను ఒప్పించి మార్పులు చేయడం లేదా పరిష్కారం చూపాల్సిన అధికారులు అవేమీ పట్టనట్లు కేవలం సరిహద్దు రాళ్లనాటి వెళ్లడం ఏంటని బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూములు సాగు చేసే వారు, సీలింగ్ పొలాలు సాగు చేసే రైతుల కష్టాలు వర్ణనాతీతం. మిగులు భూములు గుర్తించి పేదలకు పంపిణీ చేస్తారని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. కొందరు నాయకులు పలుకుబడిన ఉపయోగించి ఆన్‌లైన్‌లో పట్టాలు నమోదు చేసుకుంటున్నారని, అసైనెమెంట్ పేరుతో నిరుపేదల భూములు కాజేస్తున్నారని, ఎక్కువ శాతం దళితులే భూములు నష్టపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పట్టాదారు పాసు పుస్తకాలపై ముఖ్యమంత్రి పేరు ఉండటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించే వారు లేకపోలేదు. జాతీయ జెండా ముద్రించి ఉంటే బాగుండేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో భూసర్వే చేసి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని, మిగులు భూములు గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

వివరణ: ఆయా విషయాలపై తహసీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడమే మా కర్తవ్యం అని సమాధానం ఇచ్చారు.

సిసి రోడ్డుకు ప్రభుత్వ విప్ కాపు భూమిపూజ

కణేకల్లు : మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద నుంచి దిగువ వీధి వరకూ చేపట్టిన సీసీ రోడ్డుకు ఆదివారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి ఎవరూ ఆ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీంతో నూతన రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడమే వైసిపి ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మావతి, పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి, వార్డ్ మెంబర్ హనుమంతరావు, ఉప సర్పంచి నబీసా, కో ఆప్షన్ సభ్యుడు శర్మాస్, ఎంపిటిసి వన్నూరుసా, డాక్టర్ సోమన్న, నాగిరెడ్డి, సొల్లాపురం భాస్కర్, వీరేష్, ఖలందర్, మనీ, అల్లా బకాష్, చిక్కన్న, హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య

మోడీ, జగన్‌ను గద్దె దింపేందుకు ఏకం కావాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

ప్రజాశక్తి-ఉరవకొండ

దేశంలో మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వంతుపాడుతున్న జగన్‌ను గద్దె దింపడానికి వామపక్షాలతోపాటు ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్షాలు చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉరవకొండలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపో నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేకపోయిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ధరలు తగ్గిస్తామని, నల్లధనం వెనక్కి తీసుకొచ్చి, ఒక్కొక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని చెప్పిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేకపోయిందన్నారు. అంతేగాకుండా పాతనోట్లను రద్దు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆరోపించారు. జీఎస్టీని తీసుకురావడం వల్ల దేశంలో అనేక పరిశ్రమలు మూతబడ్డాయన్నారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని ధ్వజమెత్తారు. దేశ అభివృద్ధిని విస్మరించిన మోడీ ప్రభుత్వం కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి మరోసారి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇప్పటికే దళితులు, ముస్లింలు ఆదివాసీలపై విపరీతంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే పార్టీలు, గొంతులను అణిచివేయడానికి సిబిఐ, ఈడీల పేరుతో బెదిరింపులకు దిగుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి వైశాచిక ఆనందాన్ని పొందుతోందన్నారు. ఇకపోతే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ కూడా నియంత విధానాలను అవలంభిస్తున్నారన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేసే వారిపై కేసులు నమోదు చేయడం, గృహనిర్బంధాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. జీవో-1ని తీసుకొచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాడని విమర్శించారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టడంలో జగన్ విఫలమయ్యారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ ఆధునీకరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు లేకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీని, జగన్‌ను గద్దె దించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సిపిఎం నాయకులు రంగారెడ్డి, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, సిపిఎం నాయకులు విరుపాక్షి, కృష్ణమూర్తి, సిపిఐ సీనియర్ నాయకులు శివన్న, పార్వతీప్రసాద్ పాల్గొన్నారు.

పెన్న అహోబిలంలో కూలిన రథం పరిశీలన



కూలిన రథాన్ని పరిశీలిస్తున్న జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మరమ్మతులు చేస్తుండగా కూలిన రథాన్ని జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు ఆదివారం పరిశీలించారు. మే 10న రథోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం రథాన్ని మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో రథం కూలిపోవడం బాధాకరమన్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ హాని జరగకపోవడం సంతోషకరమన్నారు. దేవదాయ శాఖ కమిషనర్, ఆర్‌జెడి, పెద్దలు, అర్చకుల సలహాలు, సూచనలతో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే బ్రహ్మోత్సవాలకు నూతన రథం తయారు చేయడానికి వేగవంతంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్‌కుమార్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చిగిచెర్ల కృష్ణారెడ్డి రచించిన గ్రంథాలను ఆవిష్కరిస్తున్న వక్తలు

జానపద సాహిత్య ప్రేమికుడు కృష్ణారెడ్డి

గ్రంథాల ఆవిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

జానపద సాహిత్య ప్రేమికుడు చిగిచెర్ల కృష్ణారెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. ఈమేరకు ఆదివారం స్థానిక ఎన్‌జిఒ హోంలో కృష్ణారెడ్డి రచించిన తొమ్మిది గ్రంథాలను అరసం జిల్లా అధ్యక్షుడు బి.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ అధ్యక్షులు వై.వెంకటరామిరెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి కాడ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య మెడిసిన్ విద్య మాత్రమే కాదన్నారు. మన సంస్కృతిని, జానపద కళా సాహిత్యాన్ని తెలియజేసే జానపద సాహిత్యం కూడా గొప్పదే అన్నారు. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించాలన్నారు. అలాగే కృష్ణారెడ్డి రచించిన గ్రంథాలు సాహిత్య ప్రేమికులతోపాటు పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తూముచెర్ల రాజారాం, అరసం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, సి.వెంకటరామిరెడ్డి, తన్నీరు నాగేంద్ర, కంబదూరు షేక్ నబిరసూల్, షేక్ రియాజుద్దీన్, ఆకుపచ్చ వెంకటేశులు, డి.అనితమ్మ, వి.అనిత, దాసరి ఆదినారాయణ, హేమంత రాజు, చెట్ల ఈరన్న, ఆశావాది జగ్జీవన్, టీవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలను రద్దు చేయండి..

జాయింట్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం రూరల్ మండలంలో గత ప్రభుత్వంలో పొందిన నకిలీ ఇళ్లపట్టాలను రద్దు చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. ఈమేరకు జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమయంలో బినామీ పేర్లతో పట్టాలు పొందారన్నారు. ముఖ్యంగా ఉప్పరపల్లి, కురుగుంట, రాచానపల్లి, సోములదొడ్డి, ఇటుకలపల్లి, అక్కంపల్లి, కొడిమి పొలాల్లో వేలాది మందికి నకిలీ పట్టాలిచ్చారన్నారు. వాటిని టిడిపి చోటా నాయకులు ఇప్పుడు రూ.లక్షలకు అమ్ముకుంటున్నారన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో దాదాపు 6 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల అవసరం ఉందన్నారు. వారంతా స్థలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. నకిలీ పట్టాలను రద్దు చేసి అర్హులందరికీ పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఆత్మకూరు మండలం బి.యాలేరులో అక్కడి అధికారులు నకిలీ పట్టాలను రద్దు చేశారని గుర్తు చేశారు. ఇక్కడ కూడా వెంటనే నకిలీ పట్టాలను రద్దు చేసి అర్హులకు మంజూరు చేయాలని కోరారు.

నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని కరిబసవ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నేటి నుంచి 30వ తేదీ వరకు ఉచిత వేసవి శిబిరాలను నిర్వహించనున్నట్లు సీనియర్ క్రీడాకారులు ఖలందర్, మణి ప్రసాద్, ఎర్రిస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజూ ఉదయం 06:30 నుంచి 8:30, సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్..97045 32806ను సంప్రదించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-నార్పల



సమేళనానికి హాజరైన పూర్వపు విద్యార్థులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుల ఉన్నత పాఠశాలలో 1990లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు చదివేటప్పుడు ఉన్న ఉపాధ్యాయులు బషీర్, వెంకటచలపతి, నారాయణ స్వామి, కొండారెడ్డి, వెంకటస్వామి, చెందరాయుడు, మబు, మునయ్యను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అందరూ కలిసి అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి సాయంత్రం వరకు అక్కడే గడిపారు. తర్వాత ఆటపాటలతో ఉత్సాహంగా అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లోకనాథ్‌రెడ్డి, రాజగోపాల్, ఆకుల విజయ్‌కుమార్, యోగానందబాబు, విష్ణువర్ధన్‌రెడ్డి, పుల్లశ్రీధర్, గంజికుంట రమణ, కుళ్లాయప్ప, ప్రసాద్‌నాయుడు, కిరణ్, రామానాయుడు, భవాని, రోజారమణి, సుజాత, సాయిలీలా, భావమ్మ, నసీరాబేగం, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

సాహితీ శిఖరం శ్రీశ్రీ

సిపిఎం ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తెలుగు కవిత్వాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన సాహితీ శిఖరం మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) అని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని సిపిఎం నగర 1వ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ ఆకలి, పేదరికం కోరల్లో నలుగుతున్న కష్టజీవుల జీవితాలను కవితలుగా రాసిన మొట్ట మొదట కవి మహాకవి శ్రీ అన్నారు. కష్టజీవికి ఇరువైపులా ఉన్నవాడే నిజమైన కవి అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మికుల కోసం రైతు కూలీల శ్రమ తెలిసేలా కవితలు, సినిమా గేయాలు కూడా రచించి శ్రామికులు, కార్మికుల పక్షపాతిగా నిలిచారన్నారు. యువతరాన్ని ఉత్తేజ పరిచేలా అనేక విప్లవ గేయాలను రాసి దేశంలో ఉన్న సమస్యలపై పోరాట స్ఫూర్తి నింపిన గొప్ప కవి శ్రీశ్రీ అన్నాడు. ఆయన అభ్యుదయ భావాల రచనలు, కవితలు ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతి ఒక్కరు చదవడం ద్వారా మరింత చైతన్య వంతంగా, సమరశీల పోరాటాలకు ఉత్తేజం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు వలి, ప్రకాష్ రెడ్డి, నాయకులు కుమార్, రాఘవ, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా రచయితల సంఘం,



శ్రీశ్రీకి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మూసలో కొట్టుకుపోతున్న తెలుగు సాహిత్యాన్ని కొత్తపుంతలు తొక్కించి సాహితీ వినీలాకాశంలో ధవతారగా వెలుగొందిన కవి శ్రీశ్రీ అన్నారు. గుప్పెడు అక్షరాల అణువులని ఉప్పెన రూపమివ్వగల కవి శ్రీశ్రీ అన్నారు. శ్రీశ్రీ కవిత్వాన్ని ఆరాటంగా కాక పోరాటంగా మలచిన యోధుడని, ఆయన ఓ అభ్యుదయ సంతకమనీ, ఓ విప్లవ కెరటమన్నారు. అనంతరం ప్రముఖ సాహిత్య వేత్త షేక్ రియాజుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సాకే శ్రీహరిమూర్తి, ఉమర్ ఆలీషా సాహిత్య సమితి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, సాహిత్య భారతి వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సుంకర రమేష్, అనంత జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి తోట నాగరాజు, విశాలాంధ్ర బుక్ హౌస్ రిటైర్డ్ మేనేజర్ ఈరన్న, సపారె ఛారిటబుల్ ట్రస్ట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని 40వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. పేదల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదన్నారు. కావున మరోసారి ప్రజలు జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మొహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు సైపుల్లాబేగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ ఆలుమూరు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, ఎస్సీ సెల్ నాయకులు పెన్నోబిలేసు, నాయకులు ఖాదర్, షరీఫ్, ఇషాక్, గుజ్జల లక్ష్మణ్, సందీప్, పార్వతి, గౌతమి, షబ్బీర్, సల్లాఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి-గుత్తి

టిడిపి అధినేత నారా చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు ఆర్.హరినాథ్‌గౌడ్, కెసి.హరి తెలిపారు. ఆదివారం మండలంలోని కొజ్జేపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ నియంతలా వ్యవహరిస్తున్నాడన్నారు. ముఖ్యంగా వంటగ్యాస్, పెట్రో, విద్యుత్ ఛార్జీలు పెంచడంతో భారాన్ని మోయలేక సామాన్యులు విలవిలలాడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ, కన్వీనర్లు బర్దివలి, రవిగౌడ్, శ్రీకాంత్‌చౌదరి, ఎంపిటిసి జె.నారాయణస్వామి, మాజీ ఎంపిపి వీరేష్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మోడే శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచులు నాగేంద్ర, శ్రీనివాస్ చౌదరి, వెంకటరాముడు, నరసింహులు, తిరుపాలు,మాజీ కౌన్సిలర్ కె.గోవిందు, నాయకులు కోన లక్ష్మణరావు, పెద్ద శ్రీరాములు, చంద్ర, నెట్టికంటి, తిరుపాలు, దిల్కా శీనా, ఇసాక్, చిన్నరెడ్డి యాదవ్, గోవర్ధన్‌గౌడ్, కృష్ణ, సాంబ, వీరన్న, ఈరన్న, అగ్గి రాముడు, మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో గుత్తి టిడిపి నాయకులు

పలువురు టిడిపిలో చేరిక

వైసీపీకి చెందిన ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు సుంకప్ప, పెద్ద ఓబులేష్, చిన్న ఓబులేష్, నాగరాజు, శంకర్, మల్లికార్జున తోపాటు 47 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. వారికి టీడీపీ సీనియర్ నాయకులు ఆర్.హరినాథ్ గౌడ్, కేసి.హరి లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలి

హెచ్‌పిసిఎల్ డిప్యూటీ జిఎం అశ్వినీకుమార్ అగర్వాల్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలని హెచ్‌పిసిఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అశ్వినీకుమార్ అగర్వాల్ పిలుపునిచ్చారు. అనంతపురం హెచ్‌పిసిఎల్ రీజినల్ డిప్యూటీ మేనేజర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నుంచి ఏర్పాటు చేసిన ఇంధన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అరవింద్‌నగర్, విద్యుత్‌నగర్ సర్కిల్, మెడికల్ కళాశాల వరకూ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన, ప్రత్యామ్నాయ ఇంధనం వాటి ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ జగన్మోహన్, మేనేజర్ జై గంగాధర్, సుమిత్‌కుమార్‌వర్మ, సేల్స్ ఆఫీసు అనంతపురం శ్రీనివాసులు, హనుమాన్ హెచ్‌పీ గ్యాస్ డీలర్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న హెచ్‌పిసిఎల్ డిప్యూటీ జిఎం అశ్వినీకుమార్ అగర్వాల్

గడేకల్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఉరవకొండ



వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

విడపనకల్లు మండలంలోని గడేకల్ గ్రామంలో విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, సర్పంచ్ సుశీలా ఉమాశంకర్ సహకారంతో కల్పతా హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆక్యుపెయిన్, ఫిజియోథెరపీ చికిత్స ద్వారా గ్రామంలో మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, కీళ్ల నొప్పులు, మెడ నొప్పి, అధిక బరువుతో బాధపడుతున్న వారికి, చెవి, కంటి సమస్యలకు సంబంధించి, నొప్పులతో బాధపడుతున్న చికిత్స చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్లులోని సాయికృష్ణ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న కల్పతా హెల్త్ సెంటర్‌లో కీళ్లనొప్పులు, ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న వారికి 90 శాతం ఎలాంటి మందులు వాడకుండా, ఆక్యుపెయిన్, ఫిజియోథెరఫీ చికిత్స చేయడం ద్వారా 5 నుంచి 10 నిమిషాల్లో ప్రభావం కనబడుతుందన్నారు. దాదాపు 100 మందికిపైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్పతా హెల్త్ సెంటర్ సిబ్బంది, గడేకల్ గ్రామ వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షసపరిపాలన

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు నష్టం జరుగుతోందని, అధికారాన్ని, వ్యవస్థలను అడ్డం పెట్టుకుని నియంతలా చేస్తున్న రాక్షస పరిపాలనను ప్రతిఘటిస్తూ పోరాటాలు చేపడుతున్నట్లు టిడిపి అనంతపురం నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, హత్యలు, రౌడియిజం, దౌర్జన్యం చేస్తుంటే నివారించే బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి లేదా అంటూ ప్రశ్నించారు. డ్రైవర్‌ను హత్య చేసి జైలుకెళ్లి వచ్చిన వాడిని పక్కన కూర్చొబెడుతున్నారంటే వారికి చట్టం చుట్టంగా ఉందన్న సంకేతాలు ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. నీ సొంత చిన్నాన్నన హత్య విషయంలో నీ చెల్లెలు కవిత ఒక్కటే పోరాడుతుంటే కనీసం మద్దతు కూడా చెప్పకుండ మౌనం పాటించడం అనుమానాలకు తావు కలుగుతోందన్నారు. మీరు మీ కుటుంబం కోర్టుల చుట్టు తిరుగుతున్నట్లు సమాజంలో గౌరవంగా బ్రతకుతున్న వారిని కూడా కోర్టులు చుట్టు తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇది సరైంది కాదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి ఏకపక్షంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలన్నింటిని గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన చేస్తుంటే సహించాలా అన్నారు. హిట్లర్, ముస్సోరి లాంటి వారు చరిత్రలో ఉన్నారని, అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వైఎస్ఆర్‌సిపి పరిపాలనను ప్రతిఘటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటి సభ్యుడు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి



మృతిచెందిన రామకృష్ణారెడ్డి

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద నున్న పెన్నా లారీ గ్యారేజీలో లారీ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మృతుడు నంద్యాల జిల్లా సంజామల మండలం మంగపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి (35)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రామకృష్ణారెడ్డి గత 15ఏళ్లుగా సంవత్సరాలుగా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగా ఆదివారం డ్రైవర్‌గా పని చేస్తూ లారీ రిపేరు కోసం సజ్జలదిన్నె గ్రామం వద్ద ఉన్న పెన్న గ్యారేజ్‌లో లారీ ఉంచి అక్కడే చెట్టుకు ఉరేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

పిడుగుపాటుకు ముగ్గురికి తీవ్రగాయాలు

నార్పల : మండల పరిధిలోని శోదనపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు ముగ్గురు గాయపడ్డారు. సాయంత్రం కురిసిన వానకు శోదనపల్లిలో పిడుగు పడటంతో వనిత, హర్ష, రామంజినేయులు తీవ్ర గాయాలకు గురయ్యారు. వెంటనే స్థానికులు, బంధువులు 108 ద్వారా బత్తలపల్లి ఆర్డీటీకి తరలించారు. వీరిలో వనిత పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యసేవల కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

కిరాణా దుకాణంలో చోరీ

పుట్లూరు : మండల పరిధిలోని మడ్డిపల్లి గ్రామంలో ఎన్.భూపాల్‌రెడ్డికి చెందిన కిరాణా బంకులో శనివారం రాత్రి గుర్తు తెలియని వక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇందులో భాగంగా కిరాణా షాపులోకి చొరబడి 35 లీటర్ల డీజిల్, ఒక గ్యాస్ సిలిండర్‌ను మోటార్ సైకిల్‌పై పెట్టుకుని వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజీలో నమోదైంది. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అనంతపురం సిటీ : గ్రామాల్లో నివసించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చని అనంత రూరల్ మండలం రుద్రంపేట సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్ సూచించారు. ఆదివారం రుద్రంపేట పంచాయితీ పరిధిలోని చంద్రబాబు కోట్లాలలో పివికెకె కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచితో కలిసి వీధుల్లో తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



రోగులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం : నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ తన అన్న కీర్తిశేషులు కావేటి దీన దయాల్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సతీమణి సీత, కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సుబ్బారావు, ఓబుళపతి, కిష్టప్ప, నల్లప్ప, దేవ, ప్రసాద్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

శింగనమల : మండలంలోని సలకంచెరువులో నివాసం ఉండే బండెల నాగమ్మ, బండెల కోనప్ప కుమారుడు మహేష్‌బాబు వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆదివారం రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థికసాయం అందించడం ఎంతో సంతోషకరం అన్నారు. వీరి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, టిడిపి పార్లమెంట్ కోశాధికారి శ్రీనివాసులుగౌడ్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి బ్యాళ్ల సుదర్శన్, జానగాని శివ, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన

పుట్లూరు : మండల పరిధిలోని పుట్లూరు–చింతలపల్లి గ్రామ సమీపంలో వెలసిన బ్రహ్మంగారి ఆలయంలో ఆదివారం బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటల నుంచి పూజారి గంగన్న ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. దాతల సహకారంతో శ్రీ కోదండ రామచెక్కభజన ఏర్పాటు చేశారు.

రాయదుర్గం : పట్టణ పొలిమేరలోని జాతీయ రహదారి సమీపంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయంలో చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని వినతి

ఉరవకొండ : మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఇందిరానగర్‌కు ఆనుకుని ఉన్న మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సిఐ హరనాథ్‌కు పాఠశాల ఉపాధ్యాయుడు దాదా ఖలందర్, నాయకులు సుద్దాల వెంకటేష్, అంగదాల అంజి తదితరులు ఆదివారం ఫిర్యాదు చేశారు. పాఠశాల తరగతి గదుల్లో రోజూ గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగి, సీసాలు, తినుబండారాలను అక్కడే పడేసినట్లు తెలిపారు. ప్రశ్నిస్తే దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. కావున వారిని గుర్తించి అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలని కోరారు. ఇందుకు సిఐ స్పందిస్తూ త్వరలోనే ఆకతాయిల భరతం పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ వాసులు చంద్రశేఖర్, నాగేంద్ర, గురులింగ, తదితరులు ఉన్నారు.

నగరంలో రోడ్లన్నీ గుంతలమయం : టిడిపి

అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో నగరంలో ఎక్కడ చూసిన గుంతల రోడ్లతో వాహన దారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని టిడిపి రాష్ట్ర నాయకుడు దేవర్ల మురళి విమర్శించారు. ఆదివారం నగరంలోని 50వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు వేవర్ల మురళి, నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్.నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర నాయకురాలు తేజశ్విని, కూచిహరి, శిరిషాల రాంబాబు, రామాంజినేయులు, స్వామిదాస్ తదితరులు హాజరై ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఘనంగా వాసవీమాత జయంతి

రాయదుర్గం : పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య, ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా మండలి, ఆవోపా ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక వినాయక కూడలిలోని బసవేశ్వరస్వామి ఆలయం నుంచి కోటలోని నగరేశ్వరస్వామి ఆలయం వరకూ కలశాలతో ఊరేగించారు. అక్కడి నుంచి పట్టణ ప్రధాన వీధుల మీదుగా ఆర్యవైశ్య కల్యాణ మండపం వరకూ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. నగరేశ్వరస్వామి ఆలయంలో వాసవీ మాతను ప్రత్యేకంగా పూలు, ఆభరణాలతో అలంకరించి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయంతి సురేష్ కుమార్, మహిళా మండలి అధ్యక్షురాలు కళ్యాణి, తదితరులు పర్యవేక్షించారు. ఆర్యవైశ్యులు తమ వత్తి, వ్యాపారాలకు సెలవు ప్రకటించి వాసవీమాత జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

మే డే
కార్మిక దినోత్సవ

సోమవారం, మే, 1, 2023 | ప్రత్యేక అనుబంధం | పేజీలు: 12



కార్మికుల పోరాటమే నినాదం..!

శ్రమజీవుల జయకేతనం సమున్నతంగా ఎగిరిన రోజు మే డే. అప్పటి సామ్రాజ్యవాదం మీద కార్మికవర్గం పోరాడి సాధించిన విజయానికి ప్రతీక ఈ రోజు. అమెరికా సామ్రాజ్యవాదానికి, జార్జి చక్రవర్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించిన అమరవీరులకు లాల్‌సలాం అంటూ ప్రపంచ వ్యాప్తంగా మే డేను కార్మికలోకం ఘనంగా జరుపుకోవడం రివాజు. ఈ నేపథ్యంలో మేడే విశిష్టతను, మన ముందున్న కర్తవ్యాలను తెలుసుకుందాం.

మిగతా 3లో













కష్టమెక్కువ.. వేతనం తక్కువ



పని చేస్తున్న ఉపాధి కూలీలు

పెరుగుతున్న శ్రమదోపిడీ

అమలు కాని కార్మిక చట్టాలు

ఇఎస్ఐ అసుపత్రి ఉన్నా.. లేనట్టే..

రోజురోజుకూ దిగజారుతున్న కష్టజీవుల పరిస్థితి

ప్రజాశక్తి-హిదూపురం

కష్టం ఎక్కువ.. వేతనం తక్కువ.. జిల్లాలోకి ఏ పరిశ్రమలో చూసినా ఇదే పరిస్థితి.. ఏ కార్మికుడిని కదిలించినా కనీటి గాథలే.. పెరుగుతున్న శ్రమ దోపిడీని అడ్డుకునే అధికారులే కనిపించకుండా పోయారు. జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా హిందూపురం నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు ఉన్నాయి. అయితే ఏ పరిశ్రమలోనూ కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నది నగ్న సత్యం. ముఖ్యంగా హిందూపురం పారిశ్రామికవాడలో ఉక్కు, గార్మెంట్స్, రసాయన పరిశ్రమలు, రోల్‌వెల్ తదితర పరిశ్రమలు ఉన్నాయి. అలాగే లేపాక్షిలో కూడా గార్మెంట్స్ ఇతర పరిశ్రమలు, చిలమత్తూరు మండలంలో గ్రానైట్, పైపుల పరిశ్రమలతోపాటు గార్మెంట్స్ తదితర పరిశ్రమలు ఉన్నాయి. ఆయా పరిశ్రమల్లో దాదాపు వేలాది మంది కార్మికులు పని చేస్తున్నప్పటికీ కనీస వేతనం అమలు చేస్తున్న పాపానపోలేదు. అంతేగాకుండా కార్మికుల భద్రతకు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. మరోవైపు మౌలిక వసతులు ఉన్నాయో, లేదో పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ అసలు పట్టించుకోవడం లేదు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన కలెక్టర్ సైతం తమకెందుకులే అన్న విధంగా ఉన్నారు. కార్మికులందరికీ కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ వంటి సౌకర్యాలు అమలు కావడం లేదు. పరిశ్రమల్లో కార్మికుల సంఖ్యకు అనుగుణంగా మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలను సైతం కల్పించడం లేదు.

అసంఘటిత సంఘ కార్మికులకు అన్ని సమస్యలే..

నియోజకవర్గవ్యాప్తంగా అసంఘటిత రంగంలో సుమారు 50వేల మందికిపైగా పని చేస్తున్నారు. భవన నిర్మాణం, ప్రయివేట్ విద్య, వైద్యం, దుకాణాల్లో గుమాస్తాలు, వీధి వ్యాపారులు, ఇంటి పనివారు తదితర రంగాల్లో పని చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల కారణంగా భవన నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి లేకుండా పోతోందన్న విమర్శలు ఉన్నాయి. ఒక్క నెల పనులు ఉంటే మరో మూడు నెలలు పనులు లేకుండా పోతున్నాయి. నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను సైతం దారి మళ్లిస్తోంది. దీంతో నిధులు లేకపోవడంతో నిర్మాణ కార్మికుల క్లైమ్స్ సకాలంలో పరిష్కారం కావడం లేదు. అసంఘటిత రంగంలోని కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదు. సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించడం లేదు. సివిల్ సప్లై, సిమెంట్, ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు పని ప్రదేశాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

అమలు కాని కనీస వేతన చట్టం

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలలో దాదాపు 60వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో కనీసం 20 శాతం మందికి కూడా కనీస వేతనాలు అమలు కావడం లేదు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కనీస వేతనాలు రావడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఇచ్చే వేతనాలు కూడా సక్రమంగా కార్మికులకు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ, ఆరోగ్యం, పిల్లల చదువుల కోసం వారి ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. తీసుకుంటున్న అప్పులు కూడా సరిపోని పరిస్థితి ఉంది. పదో పిఆర్‌సి ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పోరాడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. అరకొరగా వేతనాలను పెంచి ఉద్యోగులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచామంటూ గొప్పలు చెప్పుకుంటున్న పరిస్థితి. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఆచరణలో అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదు.



ఇఎస్ఐ ఆసుపత్రి

శ్రమ దోపిడీకి గురవుతున్న స్కీమ్ వర్కర్లు

అంగన్‌వాడీ, ఆశాలు, మధ్యాహ్న భోజన పథకం, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్య, వైద్య రంగాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త కొత్త విధానాలను తీసుకొస్తూ వీరితో అదనపు శ్రమ చేయిస్తున్నారు. స్కీమ్ పథకాలలను ఒక్కొక్కటీ ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తూ స్కీమ్‌వర్కర్ల ఉపాధికి ఎసరు పెడుతున్నారు. మరోవైపు అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయిస్తున్నాయి. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడాన్ని సిద్ధమవుతున్నారు.



నిర్మాణ పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

దుర్భర జీవనంలో ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు

ట్రాన్స్‌ఫోర్టు రంగంలో పని చేసే కార్మికుల జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయి. మోటారు ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్ యాక్టు 1961 నిర్ధేశించిన 8 గంటల పని విధానం కాగితాలకే పరిమితమైందని చెప్పవచ్చు. ఈ చట్టం ప్రకారం నేషనల్ పర్మిట్ పొందిన వాహనంలో ఇద్దరు డ్రైవర్లు ఉండాలి. అయితే ఒక్క డ్రైవరే ఉంటున్నాడు. దీంతో వాహన డ్రైవర్లు రోజుల తరబడి ఇంటికి కుటుంబాలకు దూరంగా ఉంటూ కాలకృత్యాలు, స్నానాలు, ఆహారం తీసుకోవడం వంటివి రోడ్లపైనే చేయాల్సి వస్తోంది.

ఇఎస్ఐ ఆసుపత్రి ఉన్నా.. సిబ్బంది లేరు..


నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 60వేల మందికిపైగా కార్మికులు ఉంటున్న నేపథ్యంలో హిందూపురంలో ఇఎస్ఐ డిస్పన్సరీ ఏర్పాటు చేశారు. అయితే తగినంత సిబ్బందిని మాత్రం నియమించలేకపోతున్నారు. సాధారణంగా ఇంతమంది కార్మికులు ఉన్న చోట సూపర్ స్పెషాలిటీ ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే చిన్న అద్దె గదిలో ఆసుపత్రిని నడపడం బాధాకరం. ఈ అసుపత్రిలో మందులు, సిబ్బంది లేకా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఇఎస్ఐ ఆసుపత్రికి పక్కా భవనం నిర్మించాలని సిఐటియు ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన చేయడంతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఇప్పటికైనా నాయకులు, ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో తగిన సిబ్బందిని నియమించి కార్మికులకు సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మికులకు అండగా నిలబడుతాం

సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్.వెంకటేష్



కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన సిఐటియు ఈ ప్రాంతంలో బలంగా ఉంది. వారి సంక్షేమం కోసం ఇప్పటికే ఎన్నో ఉద్యమాలు చేపట్టాం. ఫలితంగా కొన్ని పరిశ్రమల్లో కనీస వేతనంతోపాటు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించాయి. అయితే కొన్ని పరిశ్రమలో కార్మిక సంఘాలను సైతం లోపలికి రానివ్వకుండా యాజమాన్యాలు అడ్డు తగులుతున్నాయి. ముఖ్యంగా గార్మెంట్స్ పరిశ్రమల్లో ఆయా యాజమాన్యాలు మహిళల శ్రమను దోచుకుంటున్నాయి. కనీస సౌకర్యాలు సైతం కల్పించడం లేదు. యాజమాన్యాలే కార్మికులను తీసుకురావడానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏర్పాటు చేయకపోవడంతో ఆటో సహాయంతో కార్మికులు విధులకు హాజరు కావడానికి పోతూ పలుమార్లు ప్రమాదాలు జరిగి కొంతమంది మృత్యువాత పడడమే కాకుండా అంగ వైకల్యం పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కార్మిక శాఖ స్పందించి కార్మికులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను కలుపుకుని ఆందోళనలు చేపడతాం.



అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాలలు నివాళులు అర్పిస్తున్న కమిషనర్, ఉద్యోగులు (పాతచిత్రం), ఇన్‌సెట్‌లో అంబేద్కర్ విగ్రహం

మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల కృషి

అద్భుతవనంలో అంబేద్కర్ విగ్రహం - రూ.5లక్షలతో రూపుదిద్దిన ఉద్యోగ కార్మికులు

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల కృషితో అద్భుత వనాన్ని ఏర్పాటు చేసి చెత్తకుప్పల్లో పడేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంతేగాకుండా ఈ వనంలో విగ్రహానికి రంగులు వేసి నూతన శోభను తీసుకొచ్చారు. టిడిపి హయంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలను ఆధునీకరణ చేయడంలో భాగంగా అప్పట్లో కొన్ని విగ్రహాలను తొలగించారు. ఈ తరుణంలో పాత విగ్రహాలను మున్సిపల్ కార్యాలయంలో పడేశారు. ఇలా పడేసిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఎలాగైన జీవం పోయాలని మున్సిపల్ జెఎసి అధ్యక్షులు బండి ఆనంద్‌రాజ్‌తోపాటు మనోహర్, రామాంజి, రాము తదితరులు ఒక బృందంగా ఏర్పడి ఉద్యగ, కార్మికులతో పాటు దాతల సహకారంతో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఒక ఉద్యన వనాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దారు. రంగుల హంగులతో పాటు పచ్చదనం ఉండేలా చూడటంతో కార్యాలయ ఆవరణం ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. అంతేగాకుండా రోజూ ఎంతో మంది ఈ ఉద్యానవనంలో నేడు సేదదీరుతున్నారు.

బాల్యం మగ్గాల్సిందేనా..



పంచర్ షాపులో పని చేస్తున్న బాల కార్మికుడు

కాగితాలకే పరిమితమైన బాల కార్మిక చట్టం
విద్యకు దూరమై కార్మికులుగా మారుతున్న బాల్యం
చట్టాలు అమలుకు నోచుకునేదెన్నడు..?

ప్రజాశక్తి-హిందూపురం

సమాజంలో బాలుల కోసం రాజ్యాంగం రూపొందించిన బాల కార్మిక చట్టం కాగితాలకు మాత్రమే పరిమితమైందనే విషయం తేటతెల్లంగా కనిపిస్తోంది. చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్య ఫలితంగా బాలల బాల్యం కార్మికులుగా మట్టిలోనే కరిగిపోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నారులు బాల్యంలో విద్యాభ్యాసానికి దూరంగా ఉంటూ బానిస బతుకులు అనుభవిస్తున్నారు. పేదరికం, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, ఆదుకునేవారు లేకపోవడం తదితర కారణాలతో బాల కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. 14 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న బాల, బాలికలను పనుల్లో ఉంచుకోకూడదని చట్టం చెబుతోంది. దీన్ని అతిక్రమిస్తే పనిలో పెట్టుకున్న యజమానితోపాటు తల్లిదండ్రులకు శిక్ష పడుతుంది. అలాంటి చట్టాన్ని నీరుగార్చడం బాధాకరం. సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేస్తే రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ పూర్తిగా రూపుమాపవచ్చు.

పథకాలు ఎన్నొచ్చినా ఫలితం శూన్యం

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తీసుకొచ్చినా తగిన ఫలితం ఉండటం లేదు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు గత టిడిపి ప్రభుత్వం ప్రత్యేకంగా బడిబాట కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు లేవు. అలాగే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కూడా అమ్మఒడి పేరుతో చిన్నారులు పాఠశాలలకు వెళ్తే ఆర్థికసాయాన్ని అందిస్తోంది. అయినప్పటికీ బాలకార్మికులను తగ్గించ లేకపోయారు. పాఠశాలలో పేరు ఉంటుంది.. దీనివల్ల తల్లికి అమ్మఒడి, పాఠశాలలో హెచ్‌ఎం, భోజన ఏజెన్సీ నిర్వాహకులకు మధ్యాహ్న భోజనం పెట్టినందుకు బిల్లులు చేసుకుంటున్నారే తప్ప బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

పనులు నిర్వహిస్తున్న చిన్నారులే నిదర్శనం..

నేడు మన కళ్ల ముందే చాలామంది బాలలు వివిధ రకాలు పనులు చేస్తుండటం బాల కార్మిక వ్యవస్థకు నిదర్శనంగా చెప్పవచ్చు. హిందూపురం, పెనుకొండ, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, ఉరవకొండ, అనంతపురం, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో 14 సంవత్సరాల వయసులోపు బాలలు వివిధ రకాల వర్క్‌షాపులు, కిరాణా దుకాణాలు, టి స్టాళ్లు, గుజిరీ షాపులు, భవన నిర్మాణ పనుల్లో అనేకమంది బాలలు పని చేస్తున్నారు. ఒక్క హిందూపురంలోనే దాదాపు 500 మందికిపైగా బాలకార్మికులు ఉన్నారనడం అతిశయోక్తి కాదు. ఆడుతూ పాడుతూ, ఉల్లాసంగా ఉత్సాహంగా చదువును అభ్యసించాల్సిన చిన్నారులు కుటుంబ పోషణ నిమిత్తం చిన్నతనంలోనే బరువైన పనులు చేస్తుండటం బాధాకరం. బాలకార్మికులు కళ్లకు కట్టినట్టుగా ప్రతి అధికారికీ కనిపిస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప చట్టలను అమలు చేసి బాలలకు బంగారు భవితను అందించలేకపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని బాల కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేసి బాల కార్మికులకు విముక్తి కల్పించి బంగారు భవితకు బాటలు వేయాలని పలువురు కోరుతున్నారు.



హోటల్‌లో పని చేస్తున్న బాలుడు





భవన నిర్మాణ రంగం, వర్క్‌షాపులో పనిచేస్తున్న బాలకార్మికులు

కష్టాల 'స్కీమ్' వర్కర్లు..!



◆ ఉద్యోగభద్రత కరువు ◆ వేధింపులు అధికం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చేందుకు అహర్నిషలూ శ్రమించే 'స్కీమ్' వర్కర్లకు కనీస గుర్తింపు కరువైంది. తమను వర్కర్లుగా గుర్తించాలని వారు అనేక ఏళ్లుగా పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు. ప్రభుత్వాలు వీటిని పెడచెవిన పెడుతూ వస్తున్నాయి. నిరంతరం అభద్రత, రాజకీయ వేధింపుల నడుమ జీవితాలను వెళ్లదీస్తూ వస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఉద్యోగాలు పోతాయోనన్న భయంతో బతుకులు వెళ్లదీస్తున్నారు. వర్కరుగానే గుర్తింపులేని కార్మికులకు కనీస వేతనాలు కరువయ్యాయి.

అనేక నిరాశల నడుమ 'ఆశా వర్కర్లు'

జిల్లాలో మూడు వేల మంది దాక ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. 88 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వీరు పనిచేయాల్సి ఉంటుంది. జాతీయ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి వెయ్యి మందికి ఒక ఆశా వర్కర్లు చొప్పున పనిచేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం సచివాలయానికి ఒకరు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సచివాలయం పరిధి అనేక సరికి ఒక్కో ఆశా పరిధిలో మూడు వేల మంది నుంచి ఐదు వేల మందికి ఒకరు చొప్పున వస్తున్నారు. ఇంత జనాభాకు సేవలు అందించడం ఆశలకు పెద్ద భారంగా మారుతోంది. సీజనల్ వ్యాధులతోపాటు, లెప్రసీ, లార్వా వంటి శ్యాంపుల్స్‌ను తీయాల్సి ఉంటుంది. వీటితోపాటు గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇంతటి భారాన్ని మోపుతున్న ప్రభుత్వం వారి అనేక పోరాటాల ఫలితంగా గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచినట్టు ప్రకటించింది. అయితే ఇది ఒక్కసారిగా ఇవ్వడం లేదు. రెండు విడతలుగా ఇస్తోంది. ఇకపోతే 60 ఏళ్లకే వారిని విధుల నుంచి తొలగించే నిర్ణయం చేసింది. వారికి ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వటం లేదు. వారికి ఆ సౌకర్యాలు కల్పించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ వేదింపుల నుంచి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

మధ్యాహ్న 'భోజన'ంలేని కార్మికులు

జిల్లాలో ఏడు వేల మంది వరకు మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారు. పాఠశాలల్లో పిల్లలకు భోజనం వండిపెట్టే ఈ కార్మికుల భోజనానికి మాత్రం గ్యారెంటీ లేదు. ప్రభుత్వాలు మారిన వెంటనే ఎప్పుడు నిర్వహణ బాధ్యతల నుంచి తప్పిస్తారోఅన్న భయం వెంటాడుతూ ఉంటుంది. అంతేకాకుండా ప్రభుత్వం వారికిస్తామని వేతనంలోనూ కోత పెట్టింది. నెలకు మూడు వేల రూపాయలు వేతనమిస్తామని ప్రకటించి లాక్‌డౌన్ సమయంలో వారికి వెయ్యి రూపాయలే ఇచ్చింది. పాఠశాలలు లేకపోయిన పిల్లలకు పెట్టాల్సిన భోజనానికి సంబంధించి ఇవ్వాల్సిన సరుకులను ఇళ్లకు వెళ్లి ఇస్తున్నారు. కాని ప్రభుత్వం వారికివ్వాల్సిన వేతనంలో కోత పెట్టింది. ఏజెన్సీలకు కాదని స్వచ్ఛంద సంస్థలకూ ఈ బాధ్యతలను కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తోంది.



అంగన్‌వాడీలకూ తప్పని ఇబ్బందులు

జిల్లాలో 17 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 5126 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు 4286 కాగా 840 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ప్రధాన అంగన్‌వాడీల్లో వర్కర్లు, హెల్పర్లు ఇద్దరు పనిచేస్తుండగా, మినీలో ఒక్కరు చొప్పున ఉంటారు. వీరందరూ కలిపి జిల్లాలో 9412 మంది ఉంటారు. ఇందులో ఖాళీగానున్న 800పైగా పోస్టులను భర్తీ చేస్తున్నారు. ఇంత మంది కార్మికులు నిరంతరంగా పిల్లలకు పౌష్టికాహారం అందివ్వటం, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందివ్వటం వంటివి చేస్తున్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం పాఠశాలల్లో కలిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీన్ని అంగన్‌వాడీ వర్కర్లు వ్యతిరేకిస్తున్నారు. ప్రీ స్కూళ్లుగా వీటిని నడపాలని డిమాండ్ చేస్తున్నారు. అనేక పోరాటాలు చేసిన తరువాత ప్రభుత్వం వర్కర్లకు రూ.11,500, హెల్పర్లకు రూ.7000 గౌరవ వేతనం నిర్ణయించింది. 40 సంవత్సరాలుగా పనిచేసిన ఉద్యోగ విరమణ చేసే సమయంలో వర్కరుకు రూ.50 వేలు, హెల్పరకు రూ.20 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. అనేక కేంద్రాలు అద్దెకు ఉండటంతో ప్రతి నెలా అద్దెలు చెల్లించడంలేదు. రాజకీయ వేధింపులతో తొలగించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. వీటన్నింటికీ వ్యతిరేకంగా అంగన్‌వాడీలు సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్నారు.


కార్మికులకు భద్రతేదీ?

అసంఘటిత రంగ కార్మికుల జీవితం దుర్భరం..

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉపాధి రహిత అభివృద్ధి పెరుగుతోంది. దీంతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. కొత్త ఉద్యోగాలు రావడం లేదు. మరోవైపు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, అసంఘటిత రంగ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. పారిశ్రామిక ప్రయోజనాలు కాపాడడం కోసం పోటీపడుతున్న ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ, కార్మిక, కష్టజీవుల హక్కులు, వారి సంక్షేమం పట్టడంలేదు. ప్రభుత్వ విధానాల పుణ్యమా అని 75 ఏళ్ల స్వాతంత్ర్యం అనంతరం ఉద్యోగ భద్రత, ప్రభుత్వ రంగ పరిరక్షణ, ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ వంటి హక్కుల కోసం పోరాడాల్సి వస్తోంది. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాల్సిన పాలకులే సామ్రాజ్యవాద దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, ప్రభుత్వంగ పరిశ్రమల పీక నులుపుతున్నారు. ఉద్యోగ, కార్మికుల హక్కుల అమలుకు పాటుపడాల్సిన ప్రభు త్వాలు, బాధ్యతల నుంచి తప్పుకున్నాయి. పర్యవసానంగా ప్రభుత్వరంగ సంస్థలు బలహీన పడుతున్నాయి. అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రభుత్వ రంగ పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. శాశ్వత స్వభావం కలిగిన స్థానాల్లో సైతం ఒప్పంద కార్మికులను నియమిస్తున్నారు. మరోవైపు అసంఘటిత రంగ కార్మికులు పెరుగుతుండడంతో ఉద్యోగ భద్రత ఎండమావిగా మారింది. ప్రభుత్వ విధానాల వల్ల స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డు, బిహెచ్ఇఎల్ సంస్థలు విలవిల్లాడుతున్నాయి. సొంత గనులు లేక స్టీల్‌ప్లాంట్ అవస్థలు పడుతోంది. ముడిసరుకు లేక ఉత్పత్తి వ్యయం అధికమవుతోంది. నిర్మాణం కాని ప్రయివేటు బ్రహ్మణీ స్టీల్ కంపెనీకి గనులు కేటాయించిన ప్రభుత్వం, దేశాభివృద్ధికి వెన్నెముక లాంటి ప్రభుత్వరంగమైన విశాఖ స్టీల్ పరిశ్రమపై వివక్ష ప్రదర్శిస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించడానికి నిరాకరిస్తోంది. పైగా స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించగా గట్టిగా వ్యతిరేకించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్లాంట్‌ను సంక్షోభం దిశగా నడిపించి, ప్రయివేటీకరణకు మార్గం సుగమం చేయాలని కుట్ర పన్నుతోంది. వామపక్షాలు ప్రధానంగా సిపిఎం ఒత్తిడితో బిహెచ్ఇఎల్ విలీనం చేసినప్పటికీ ఉద్యోగులను ప్రభుత్వం మోసగిస్తోంది. 1997 నుంచి వేతన ఒప్పందం బిహెచ్ఇఎల్ ఉద్యోగులకు అమలు కావడం లేదు. లాభాలను ఆర్జించే విశాఖ పోర్టు, ప్రయివేట్ పోర్టుల రాకతో ప్రథమ స్థానం కోల్పోయింది. ఆర్థికమాంద్యంతో చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. వీటిలో పనిచేసే కార్మికులు రోడ్డున పడుతున్నారు.





సంక్షోభ భారం కార్మికులపై నెట్టే ప్రయత్నం

సంక్షోభాలను కార్మికులపైకి నెట్టేందుకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాయి. ప్రభుత్వాల ఉద్దీపన పథకాలు జేబుల్లోకి వెళ్లిపోయాయి తప్ప కార్మికులకు చేరలేదు. సంక్షోభం వల్ల పరిశ్రమలు ఇబ్బందుల్లోకి వెళ్లి ఉత్పత్తులు పడిపోతున్నాయి. ఇందువల్ల కార్మికుల ఆదాయం తగ్గిపోతుంది. ప్రోత్సాహకాలు తగ్గిపోయాయి. ప్రయివేటు రంగంలో కార్మికులకు ఇస్తున్న సదుపాయాలపై దాడులు మొదలయ్యాయి. వేతనాలు, ఇతర సౌకర్యాల్లో కోత విధించడమే కాకుండా, క్యాంటీన్ సబ్సిడీలు భరించడానికి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయి. సబ్సిడీ స్థానంలో 'నో లాస్– నో ప్రాఫిట్' సూత్రాన్ని తెరమీదకు తీసుకొచ్చాయి. హెచ్‌పిసిఎల్‌లో అధ్వాన్నంగా ఉన్న ప్రయివేట్ క్యాంటీన్లలో నాణ్యత పెంచాలని కార్మికులు మొరపెట్టుకున్నా యాజమాన్యం స్పందించ లేదు. స్టీల్ ప్లాంట్ క్యాంటీన్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. కార్మికులకు ఇచ్చే వేతనాల్లో కోతలు పెట్టడానికి యాజమాన్యాలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి.

అమలు కాని చట్టాలు

అసంఘటిత రంగంలో కనీస వేతనాలు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ వంటి చట్టాలు అమలు కావడం లేదు. కార్మికులు, ఉద్యోగులు అభద్రతతో పనిచేస్తున్నారు. కార్మిక సంక్షేమ శాఖ నిస్సహాయస్థితిలోకి నెట్టబడింది. న్యాయం జరుగుతుందన్న ఆశ కార్మికులకు లేకుండాపోయింది. కార్మిక సంక్షేమ శాఖ యాజమాన్య ప్రయోజనాలను కాపాడే శాఖగా మారిపోయింది. ఉద్యోగ, కార్మిక సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటోంది. సిఐటియు నిర్వహించిన పోరాటాల ఫలితంగా అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర శాసనం చేస్తామని ఇచ్చిన హామీని రాష్ట్రంలోని గత ప్రభుత్వం అమలు చేయలేదు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో శాశ్వత కార్మికులు కంటే ఒప్పంద కార్మికులే ఎక్కువగా ఉన్నారు. సంస్కరణల వల్ల ఒప్పంద, అసంఘటిత రంగ కార్మికులు ఎక్కువవుతున్నారు. జీడి పిక్కల పరిశ్రమల్లో 20 వేల మందికిపైగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరిలో అత్యధిక మంది మహిళలు ఉన్నారు. కాఫీ తోటల్లో వేలాది మంది పనిచేస్తున్నారు. వీరికి చట్ట ప్రకారం రావాల్సిన హక్కులేవీ ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అమలు చేయడం లేదు. 10 నుంచి 20 ఏళ్లుగా సంక్షేమ హాస్టల్‌లో పనిచేసే ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి పాలకులకు మనస్కరించ లేదు. సంక్షేమ హాస్టళ్లలో తాత్కాలిక ఉద్యోగాల పేర వేలాది మందితో ప్రభుత్వం పని చేయించుకుంటోంది. సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదు. ఐటిడి ఎలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు వేతనాలు చెల్లించడం లేదు. దాదాపు 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ఎటువంటి ప్రమాదాలు జరిగినా పట్టించుకునే నాథుడే లేడు. పొట్టచేత పట్టుకొని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చే వారికి ఉపాధి లేక చివరికి ఇంటి పని వారిగా మారుతున్నారు. మహిళలకు లైంగిక వేధింపులు, అవమానాలు నిత్యకృత్యం. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వినాశకర ఆర్థిక విధానాలు కార్మికులు, కష్టజీవులను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇటువంటి వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పెరుగుతోంది. కాంట్రాక్టీకరణ, ప్రయివేటీకరణ వంటి విధానాలను తిప్పి కొట్టకుండా కార్మిక వర్గం తమ హక్కులను సాధించుకోవడం సాధ్యం కాదు. మే డే స్ఫూర్తితో కార్మికులు కష్టజీవులు తమ హక్కుల కోసం పోరాటాలకు పునరంకితం కావాలి.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు పోరాటం

ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రజల కొనుగోలు శక్తి పెంచినట్లయితే పారిశ్రామికీకరణ ఉపాధి కల్పనకు అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వాలు ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి ముందుకు రాకపోగా, కార్మికులపై, అసంఘటిత రంగ కార్మికులపై దాడి చేస్తోంది. కార్మికుల వేతనాల్లో పెరుగుదల, సౌకర్యాలు వంటి చర్యల ద్వారా ఆర్థిక మాంద్యం నుంచి బయట పడవచ్చు. ఈ దిశగా ప్రత్యామ్నాయ విధానాలపై పోరాటం చేసేందుకు సిఐటియు కృషి చేస్తోంది. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాల పెంపు కోసం పోరాటాలు, సమ్మె చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్, హెచ్‌పిసిఎల్ వంటి ప్రభుత్వరంగ పరిశ్రమల్లో కార్మికులకు సిఐటియు నాయకత్వం వహిస్తోంది. ఆర్థిక మాంద్యం ప్రభావం నుంచి దేశాన్ని రక్షించుకోవాలంటే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలి. ఈ విధానాలకు ఆద్యులైన అమెరికాతో సహా అనేక దేశాల్లో ప్రయివేటు రంగాన్ని సైతం, ప్రభుత్వం చేసే చర్యలు చేపడుతోంది. అయితే మన పాలకులు మాత్రం ప్రభుత్వ రంగాన్ని బలహీన పరిచే విధానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రపంచ అనుభవం నుంచి గుణపాఠం తీసుకోవడానికి నిరాకరిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి వంటి జిల్లాల్లో ఉద్యమాలు నిర్వహించడానికి కార్మికులను సిఐటియు సమీకరిస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయరాదని, సొంత గనులు కేటాయించాలని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనలను విరమించుకోవా లని, షిప్‌యార్డును పునరుద్ధరించాలని, బిహెచ్ఇఎల్ అప్పులను మాఫీ చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు మే డే స్ఫూర్తితో కార్మికవర్గం పోరాటాలకు సన్నద్ధం కావాలి.

మారని కొలిమి కార్మికుల బతుకులు



ప్రజాశక్తి-కదిరి అర్బన్

"కూలికి పోతేనే కుండ కాలుతుంది.. కుండ కాలితేనే కడుపు నిండుతుంది" అనే సామెత వింటుంటాము. అయితే 'పెనంలో నుంచి పోయిలో పడ్డాం' అనే చందంగా తయారైంది మా పరిస్థితి అంటున్నారు కొలిమి కార్మికులు. ఇనుమును బొగ్గుల్లో కాల్చి సమ్మెటతో కొట్టి వివిధ రూపాల్లో తయారుచేస్తాం.. అలాంటి తమ బతుకుల్లో వెలుగులు లేవని పేర్కొంటున్నారు. బొగ్గుల్లో కాలితే ఇనుమే కరుగుతుంది.. కానీ నిత్యం నిప్పుల కొలిమితో సహ జీవనం చేస్తున్న తమ జీవితాలు మాత్రం మారడం లేదంటున్నారు. సమాజానికి ఉపయోగపడే పనిముట్లు, పరికరాలు అందిస్తున్న తమకు ఆదరణ కరువైందని వాపోతున్నారు. రోజు రోజుకూ వృత్తి కనుమరుగవుతున్న క్రమలో కొలిమి కార్మికులకు కుటుంబ పోషణ భారమవుతోంది. కదిరి పట్టణంలోని కూరగాయల మార్కెట్ పక్కన కొలిమి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికుల ఆవేదన వర్ణనాతీతం. ఆదుకోవాల్సిన, భరోసా ఇవ్వాల్సిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తమవైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మానవతా దృక్పథంతో తమ గోడు వినేవారే కరువయ్యారని వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కొలిమి కార్మికుల తలరాతలు మారకపోగా మరింత కష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. వీరి వృత్తి కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో కుటుంబ పోషణ భారమైందని కంటతడి పెట్టుకొంటున్నారు. కన్న బిడ్డలు, కని పెంచిన తల్లిదండ్రులకు సరైన గూడు, గుడ్డ, కూడు అందించలేని ఈ కొలిమి వత్తిలో జీవితాంతం కాలిపోవాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేశారు.



కనుమరుగవుతున్న వృత్తి ...
భారమవుతోన్న కుటుంబ పోషణ...

హోలీ అనే కొలిమి కార్మికుడు మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఇదే వత్తిని నమ్ముకొని పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టామని, అయితే నేటికీ రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఒకవైపు, యంత్రాలు, వ్యవసాయ పనిముట్ల తయారీలో పరిజ్ఞానం మరోవైపు తమ కడుపు కొడుతున్నాయని వాపోయాడు. అలీ అనే మరో కార్మికుడు మాట్లాడుతూ కరెంటు బిల్లు రూ. 200 రాగా 'అమ్మ ఒడి' పథకం వర్తించదని పేర్కొనే ఇలాంటి ప్రభుత్వము ఉంటే కార్మికుల కష్టాలు ఎలా తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ బాషా అనే కార్మికుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లిన చిన్న సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోలేదని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మా తలరాత మారలేదని వాపోయాడు. కొలిమి కార్మికుల సంఘం లేనందువల్ల సమస్యలు మరిన్ని పెరిగిపోయాయి అన్నారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకొనే వరకూ "కార్మికుల కష్టాలు తీరుస్తాం.. రైతుల కష్టాలు తీరుస్తాం.. ప్రజలు కష్టాలు తీరుస్తాం.." అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు కొలిమి కార్మికులకు చేసింది శూన్యమని విమర్శించారు. మరో కార్మికుడు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇల్లు కావాలన్నా, జగనన్న విద్య దీవెన కావాలన్నా, జగనన్న అమ్మఒడి అందాలన్నా వాలంటీర్‌కు వచ్చినప్పుడల్లా రూ. 200 చేయి తడపాల్సిందేనని వాపోయాడు. ఇలా కొలిమి కార్మికుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. బాడుగ ఇళ్లల్లో ఉంగూ అద్దె కట్టలేక జీవన ఆధారం లేక రోజూ అర్థాకలితో కాలం గడుపుతున్నామని కొలిమి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొలిమి వత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపి తబ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు మొరపెట్టుకొంటున్నారు.

మేడే శుభాకాంక్షలు
మండలంలోని అధికారులకు, ప్రజాశక్తి పత్రిక, సిబ్బందికి, కార్మికులకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు, నాయకులకు "మేడే" శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని, గోరంట్ల మండలం

కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
తమ హక్కుల సాధనలో అసువులు బాసిని కార్మికులకు జోహార్లు అర్పిస్తూ..
నిరంతరం శ్రమనే నమ్ముకున్న కార్మికులందరికి "మేడే" శుభాకాంక్షలు...
డా॥ ఉదయ్ కుమార్, పశువైద్యాదికారి బుక్కపట్నం

కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
తమ హక్కుల సాధనలో అసువులు బాసిని కార్మికులకు జోహార్లు అర్పిస్తూ..
నిరంతరం శ్రమనే నమ్ముకున్న కార్మికులందరికి "మేడే" శుభాకాంక్షలు...
కార్మికుల శ్రేయోభిలాషి, పుట్టపర్తి

"మేడే" శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని కోరుకున్న దినం మేడే...
కార్మిక, కర్షక, శ్రమజీవులకు, కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.
ఇ.తిప్పమ్మ
ఎ.పి.ఎం.
వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది, నార్పల మం॥

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
- పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను పరిరక్షించుకొందాం.
- నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాం.
- కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

కె.దివాకర్ ఏపిఎస్ఆర్టిసి డిపో అధ్యక్షులు ఎంప్లాయిస్ యూనియన్, కదిరి
టి.జె.పి. నాయుడు ఏపిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్, కదిరి
కె.హరికుమార్ ఏపిఎస్ఆర్టిసి డిపో ట్రెజరర్ ఎంప్లాయిస్ యూనియన్, కదిరి డిపో
పి.శంకరప్ప ఏపిఎస్ఆర్టిసి డిపో కార్యదర్శి ఎంప్లాయిస్ యూనియన్, కదిరి డిపో

"మేడే" శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని కోరుకున్న దినం మేడే... కార్మిక, కర్షక, శ్రమజీవులకు, కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.
దాసరి మహేష్
ఆటో యూనియన్ (పెడపల్లి)
కరావులపల్లి, గోరంట్ల మండలం

"మేడే" శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని కోరుకున్న దినం మేడే... కార్మిక, కర్షక, శ్రమజీవులకు, అంగన్‌వాడీ వర్కర్లకు, కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.
శ్రీ రెడ్డి ప్రకాష్, గ్రేడ్-2
పంచాయతీ సెక్రెటరీ, అల్లాపల్లి జి.పి.

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
- పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను పరిరక్షించుకొందాం.
- నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాం.
- కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

వి.వెంకటరమణ సిపిఎం నాయకులు సున్నంపల్లి
శ్రీరాములు సిఐటియు మండల కార్యదర్శి ఓబులదేవరచెరువు
ఎల్.కుళ్లాయప్ప సిఐటియు మండల అధ్యక్షులు ఓబులదేవరచెరువు
వి.కాంతమ్మ సిపిఎం మహిళ కార్యకర్త ఓబులదేవరచెరువు

మేడే శుభాకాంక్షలు...
నల్లమాడ మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, చారుపల్లి పంచాయితీ ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
ఆర్.నిర్మల
గ్రామ సచివాలయ సెక్రటరీ,
చారుపల్లి గ్రామం, నల్లమాడ మం॥

మేడే శుభాకాంక్షలు
ప్రపంచంలోని కార్మికులు, శ్రమజీవులు ఐక్యం కావాలని కోరుకున్న దినం మేడే... కార్మిక, కర్షక, శ్రమజీవులకు, వర్కర్లకు, కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.
డా॥ నారాయణస్వామి నాయక్
పశువైద్యాధికారి
తలుపుల మండలం

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, మేడే శుభాకాంక్షలు...
జ్యోతి లత
అంగన్‌వాడి యూనియన్ జిల్లా నాయకురాలు, తాడిపత్రి
అంగన్‌వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ తాడిపత్రి డివిజన్

మేడే శుభాకాంక్షలు
మండలంలోని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, కార్మికులకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు "మేడే" శుభాకాంక్షలు...
నరసింహారెడ్డి, (సమర్) స్టోర్ డీలర్, మండల సచివాలయాల కన్వీనర్, గోరంట్ల

కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
తమ హక్కుల కోసం పని గంటల అమలు కోసం పోరాడి సాధించుకొన్న సందర్భంలో ఎందరో కార్మికులు అమరవీరులైయ్యారు. వారికి జోహార్లు అర్పిస్తూ..కార్మికులు జరుపుకొంటున్న "మేడే" శుభాకాంక్షలు తెలుపుతూ.. మీ..
సామకోటి ఆదినారాయణ
తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి, పుట్టపర్తి

మేడే శుభాకాంక్షలు
కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కోరుకొంటూ...
కార్మికులకు విప్ల వందనాలు.
కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి!
ప్రీమియర్ డయాగ్నస్టిక్ సెంటర్
టవర్‌క్లాక్ దగ్గర, కదిరి

డా॥ టి.సనత్‌రెడ్డి
MBBS, M.S, FMAS
MCH Urologist (Osmania)
Ex.Consultant Medical Hospital (Hyderabad) Urology, Andralagist Laproscopic Surgeon
ప్రతి గురువారం ఉదయం 8 గం॥ల నుండి 10 గం॥ల వరకు

డా॥ డి.చైతన్యరెడ్డి
MBBS, M.D, DM (Osmania)
గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ & హెపటాలజిస్ట్
కన్సల్టెంట్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ (AIG HYD)
ప్రతి నెల 1వ, 3 ఆదివారం ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు

డా॥ వై.సుభాష్ చంద్రబోస్
MBBS, M.D, (జిప్‌మర్, పాండిచ్చేరి) DM (Cardiology)
గుండె వైద్య నిపుణులు
డి.యం.కార్డియాలజి (జయదేవ్ హార్ట్ ఇన్స్‌టిట్యూట్, బెంగళూరు)
ఎక్స్-కన్సల్టెంట్ అపోలో (జూబ్లీహిల్స్, హైదరాబాదు)
కన్సల్టెంట్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్
ప్రతి ఆదివారం ఉదయం 10 గం॥ల నుండి మ॥ 2గం॥ల వరకు
మా వద్ద 2D ECHO సదుపాయం కలదు

డా॥ కె.కిరణ్‌కుమార్‌రెడ్డి
MBBS, DDVL
Dermatologist, trichologist, Cosmetologist
చర్మవ్యాధి నిపుణులు
ప్రతినెల 2వ ఆదివారం 4వ ఆదివారం
ఉదయం 7 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు

"మేడే" శుభాకాంక్షలు
కళ్యాణదుర్గం డివిజన్ కార్మికులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు "మేడే" శుభాకాంక్షలు
అయూబ్ డివిజన్ ఇన్‌ఛార్జి, కళ్యాణదుర్గం

"మేడే" శుభాకాంక్షలు
మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు "మేడే" శుభాకాంక్షలు
అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్-సోమందేపల్లి

మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకంకండి!
పోరాడితే పోయేదేమిలేదు
బానిస సంకెళ్లు తప్పా అని ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమైన మేడే సందర్భంగా కార్మికులందరికీ మా హార్దిక శుభాకాంక్షలు.
టి.కేశవరెడ్డి
వైయస్సార్ పట్టణ అధ్యక్షులు, కణేకల్లు

మేడే శుభాకాంక్షలు
మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అభిమానులకు, శ్రేయోభిలాషులకు మేడే శుభాకంక్షలు...
ఆర్.జి.సాయితేజ హెచ్.యమ్
గణేష్ టీచర్
నాగమణి యం.ఇ.ఓ
శాంతమ్మ యం.పి.పి .స్కూల్ బి.టి.ప్రాజెక్టు, గుమ్మగట్ట మం॥
నాగవేణి యం.పి.పి .స్కూల్ బి.టి.ప్రాజెక్టు, గుమ్మగట్ట మం॥
వనితమ్మ యం.పి.పి .స్కూల్ బి.టి.ప్రాజెక్టు, గుమ్మగట్ట మం॥
మారెక్క యం.పి.పి .స్కూల్ బి.టి.ప్రాజెక్టు, గుమ్మగట్ట మం॥

మే డే శుభాకాంక్షలు
శ్రమ జీవుల పండుగ మే డే ఐఎం ఎల్ డిపో హమాలీలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మే డే శుభాకాంక్షలు.
వై .మోహన్ రెడ్డి, కార్యదర్శి, ఐఎంఎల్ డిపో జెసి నాయకులు, **ఈ.నాగార్జునరెడ్డి,** మాజీ మేస్త్రి ,ఐఎంఎల్ డిపో నాయకులు, **జి.తిరుపాల్,** అధ్యక్షులు, ఐఎంఎల్ డిపో నాయకులు, **రమేశ్, అధ్యక్షులు,** ఐఎంఎల్ డిపో నాయకులు, **దాసరి సుబ్బు,** కార్యదర్శి, ఐఎంఎల్ డిపో నాయకులు, **జయరాం,** మేస్త్రీ, ఐఎంఎల్ డిపో నాయకులు, **దేవదాసు,** మెంబర్, ఐఎంఎల్ డిపో నాయకులు
అనంతపురం

మేడే శుభాకాంక్షలు
పంచాయితి అభివృద్ధే తమ లక్ష్యం
పారిశుద్ధ కార్మికులకు, కర్షకులకు, వైసిపి నాయకులకు, శ్రేయోభిలాషులకు, "మేడే" శుభాకాంక్షలు
వలిపి రూప, రవి
సర్పంచ్ బుచ్చయ్యగారిపల్లె, బుక్కపట్నం మం॥

మేడే శుభాకాంక్షలు
నల్లమాడ మండల కార్మికులకు, కర్షకులకు, రైతులకు, అధికారులకు, ప్రజలకు, "మేడే" శుభాకాంక్షలు...
సాయినాథ గౌడ్ ట్రాన్స్ కో మండల ఏ.ఈ, నల్లమాడ మం॥
మల్లి ఎల్.యమ్ నల్ల శింగయ్యగారిపల్లి ఏరియా నల్లమాడ మం॥

మేడే శుభాకాంక్షలు
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, మేడే శుభాకాంక్షలు...
అంగన్‌వాడి ప్రాజెక్టు డైరెక్టర్ అనంతపురం
ఎ.నాగమణి సిడిపిఒ, గుత్తి
అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ గుంతకల్లు మండలం

మేడే శుభాకాంక్షలు
శ్రీ సత్యసాయి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా సిపిఐ నాయకులు, వేమయ్య యాదవ్ గారికి, నియోజకవర్గ నాయకులు, అంజిగారికి, నల్లమాడ మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలకు "మేడే" శుభాకాంక్షలు...
హయాసాబ్ సిపిఐ సీనియర్ నాయకులు, మీసాలవాండ్లపల్లి, నల్లమాడ మం॥
వెంకటరమణ సిపిఐ నాయకులు, నల్లమాడ

మేడే శుభాకాంక్షలు
మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
సిరివరం వి.ఆర్.ఒ
నారానాగేపల్లి, రొద్దం

మేడే శుభాకాంక్షలు
రొద్దం మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
నాగేంద్ర
తెలుగుదేశం పార్టీ
రొద్దం క్లస్టర్ ఇన్‌చ్ఛార్జీ

మేడే శుభాకాంక్షలు
రొద్దం మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
వీరేష్
వైసిపి నాయకులు,
ఎం.కొత్తపల్లి, ఎంపీటీసీ, రొద్దం

మేడే శుభాకాంక్షలు
రొద్దం మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
లైబ్రరీ నాగార్జున
రొద్దం

మేడే శుభాకాంక్షలు...
రొద్దం మండల పరిధిలోని కార్మికులకు, కర్షకులకు, అధికారుకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు "మేడే" శుభాకాంక్షలు
అంజి రెడ్డి
కరస్పాండెంట్,
టీచ్ హై స్కూల్, రొద్దం

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
May Day
- పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను పరిరక్షించుకొందాం.
- నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాం.
- కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. రైతుల ఐక్యత వర్ధిల్లాలి - రైతు భూములు రైతులకు చెందాలి.

షుగర్ ఫ్యాక్టరీ భూ నిర్వాసితులు
ఎస్.సి. జడ్ భూ నిర్వాసితుల సంఘం
పరిగి, మడకశిర

"మేడే" శుభాకాంక్షలు
రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ గారికి, జిల్లా కలెక్టర్ గారికి, పుట్టపర్తి విద్యుత్ ఎ.డి. ఇ.షాజహాన్ గారికి మరియు మండల విద్యుత్ ఎ.ఇ. వెంకటేష్ నాయక్ గారికి, విద్యుత్ ఉద్యోగులకు, సిబ్బందికి, రైతులకు, ప్రజలకు మేడే శుభాకాంక్షలు.
బి.యుగంధర్
ఎపిఎస్‌పిడిసిఎల్, విద్యుత్ లైన్‌మెన్
కొత్తచెరువు, శ్రీసత్యసాయి జిల్లా

మేడే శుభాకాంక్షలు
May Day
ప్రపంచ కార్మికులారా ఏకంకండి!
పోరాడితే పోయేదేమిలేదు
బానిస సంకెళ్లు తప్పా అని ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమైన మేడే సందర్భంగా కార్మికులందరికీ మా హార్దిక శుభాకాంక్షలు.
మీ... శ్రేయోభిలాషి

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
May Day
- పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను పరిరక్షించుకొందాం.
- నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తాం.
- కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

బి.రామక్రిష్ణ సిపిఎం మండల కార్యదర్శి గుత్తి
వి.నిర్మల సిఐటియు మండల కార్యదర్శి గుత్తి
ఎం.మల్లేశ్ సిఐటియు మండల అధ్యక్షులు గుత్తి
ఉరుముల మల్లికార్జున కెవిపిఎస్ మండల కార్యదర్శి గుత్తి

మేడే శుభాకాంక్షలు
May Day
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.
ప్రొప్రైటర్: ప్రశాంత్‌రెడ్డి
డిగ్రీ కాలేజ్ ప్రక్కన,
అనంతపురం రోడ్ కదిరి,
సెల్: 9652549760.

మేడే శుభాకాంక్షలు
May Day
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.
కె.వెంకటరమణరావ్
కె.వి.ఆర్. అసోసియేట్స్
గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా

పారిశుధ్య కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు



కార్మికుల సమస్యలను మున్సిపల్ ఆర్.డి మూర్తికి వివరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు ఎటిఎం నాగరాజు, కె.నాగభూషణం

పోరాటాలతోనే కార్మికుల హక్కుల సాధన

మే 19 నుంచి జిల్లాలో జీపుజాతా

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏటీఎం నాగరాజు, కె.నాగభూషణం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం, పాలక వర్గాలకు పట్టడం లేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి కె.నాగభూషణం, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు పేర్కొన్నారు. మే డే సందర్భంగా వారు ప్రజాశక్తితో కార్మికుల సమస్యలను వివరించారు. సిఐటియు అనుబంధంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేసింది. కొన్ని సమస్యలకు పోరాటాల మూలంగా పరిష్కారం లభించినా, పూర్తి స్థాయిలో పరిష్కారం జరగాల్సి ఉంది. వాటిని ప్రభుత్వం దష్టికి, స్థానిక పాలక వర్గాల దష్టికి తీసుకెళ్లి వారి హక్కులు కాపాడేందుకు కషి చేస్తున్నాం. ప్రభుత్వం, పాలక వర్గాలు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయి.



కె.నాగభూషణం

జిల్లాలో కొవిడ్ కారణంగా తొలిగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాల్సి ఉంది. అనంతపురం కార్పొరేషన్ మినహా మిగిలిన చోట్ల కార్మికులను తీసుకోని పరిస్థితి నెలకొంది. వీటితో పాటు అనారోగ్యం కారణాలతో మతి చెందిన కార్మికులకు ఇప్పటి వరకు ఈఎస్ఐ, పిఎఫ్ కార్యాలయాల నుంచి డెత్ బెనిఫిట్స్ ఇప్పించేందుకు పాలక వర్గాలు కషి చేయడం లేదు. పారిశుధ్య కార్మికులకు మెనూ ప్రకారం రక్షణ పరికరాలు ఇవ్వడం లేదు. చేతి గ్లౌస్, యూనిఫామ్, సబ్బులు, నూనెలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. వీటికి తోడు చీపుర్లు అరకొరగా అందించి పాలక వర్గాలు చేతులు దులుపుకొంటున్నాయి. కార్మికులే సొంత డబ్బులతో చీపుర్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు, కార్మికుల ఆరోగ్యం పట్ల పాలక వర్గాలకు చిత్త శుద్ధి లేకుండాపోయింది. కళ్యాణదుర్గం లాంటి మున్సిపాలిటీల్లో ఉన్న కొద్దిపాటి కార్మికుల్లో కొందరిని ప్రజాప్రతినిధులు వారి సొంత కార్యక్రమాలకు వినియోగించుకొంటున్నారు. అనారోగ్యం, ప్రమాదంతో వంద మంది దాకా జిల్లాలో చనిపోయారు. వారి కుటుంబాలకు ఇప్పటికీ డెత్ బెనిఫిట్స్, కుటుంబాల్లోని ఇతరులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోలేదు. అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ప్రకటనలు చేస్తున్నా, ఆచరణలో అమలు చేసింది శూన్యం.



ఎటిఎం నాగరాజు

సమస్యలపై పోరాటం

పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారంపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా రెండు బృందాలుగా ఏర్పడి జీపుజాతాలు నిర్వహించాలని నిర్ణయించాం. అందులో భాగంగా మే 19వ తేదీ నుంచి జిల్లాలో జీపుజాతా ప్రారంభం కానుంది. ఇందులో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ రెగ్యులర్ కార్మికులకు సీపీఎస్ రద్దు, జీపీఎఫ్ అకౌంట్స్ తెరవాలని, హెల్త్ కార్డ్స్, డీఏలు, ఇంక్రిమెంట్లు, బకాయి ఉన్న సరెండర్ లీవులు, రక్షణ పరికరాలు, పనిముట్లు యూనిఫామ్, కుట్టుకూలీ వెంటనే ఇవ్వాలని, అవుట్‌ర్సింగ్, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని, ఎన్ఎంఆర్ కార్మికులకు డీఏ, ఐఆర్‌లతో పాటు హెల్త్ అలవెన్సులు ఇవ్వాలని, కొవిడ్, మలేరియా, గార్బేజ్, క్లాప్ ఆటో డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని, స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచాలనే డిమాండ్లతో జాతా సాగుతుంది. 2019 కొవిడ్ సమయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో అదనంగా 70 మంది కార్మికులను తీసుకొని ప్రాణాంతకమైన కొవిడ్ సమయంలో వారితో పనులు చేయించుకుని అనంతరం జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో తొలగించారు. అనంతపురం నగరంలో పోరాటం చేసి 70 మంది కార్మికులను ఇప్పటికీ యథావిధిగా కొనసాగిస్తున్నాం.

శ్రమజీవుల జయకేతనం.. మే డే

కార్మికుల పోరాటమే నినాదం..!

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కనీస హక్కులు, ఎనిమిది గంటల పనిదినం, సమానపనికి సమాన వేతనం కోసం కార్మికవర్గం పోరాడి విజయం సాధించిన తీపి గుర్తు మేడే. అటువంటి విజయానికి ప్రస్తుత పాలకులు తూట్లు పొడుస్తున్నారు. పని దినాన్ని 8 నుంచి 12 గంటలకు మార్చడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చట్టాలను కుదించి నాలుగు కోడ్స్‌గా విభజించి అమలుకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త హక్కులను సాధించుకోవడం మాటెలా ఉన్నా ఉన్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికలోకం సంఘటితంగా పోరాడాలి. సరైన వేతనం కోసం, సాంఘిక సంక్షేమ కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ, ఉపాధి, సామాజిక న్యాయం కోసం, మెరుగైన జీవన విధానం కోసం మేడే స్ఫూర్తితో కార్మికవర్గం పోరుబాటకు సిద్ధం కావటమే తక్షణ కర్తవ్యం.

ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రయివేటీకరణ పేరుతో నయా సామ్రాజ్యవాద శక్తులు కార్మికలోకానికి సరికొత్త సవాళ్లు విసురుతున్నాయి. సుమారు 136 ఏళ్ల క్రితం కార్మిక లోకం త్యాగఫలితంగా సాధించుకున్న హక్కులకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. ప్రభుత్వాలు ఒకటొకటిగా హక్కులను హరించివేస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని దేశాలూ కార్మికుల మీద ముప్పేట దాడులను ఎక్కుపెడుతున్నాయి. ఎస్ఇజెడ్‌ల పేరిట బానిసత్వ పనిదినానికి నాంది పలుకు తున్నాయి. నాటి (మొదటి పేజీ తరువాయి..) 16 గంటల, 12 గంటలు పని దినానికి వ్యతిరేకంగా పోరుటాన్నెక్కిపెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని తిరిగి 12 గంటలకు మార్చేందుకు కుట్ర జరుగుతోంది. కార్మిక చట్టాలను యాజమాన్యాల ప్రయోజనాల కనుగుణంగా సవరిస్తున్నారు. సంఘటిత శక్తిగా ఉంటే కార్మికలోకాన్ని ఎదుర్కొనలేమని భావించి అసంఘటిత రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రయివేటు సంస్థల్లో కూడా కాంట్రాక్టీకరణ, అవుట్ సోర్సింగ్ పెరుగుతోంది. ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమల్లో ఉద్యోగ నియామకాలకు ఎప్పుడో తిలోదకాలిచ్చేశారు. ఉద్యోగ విరమణ జరిగిన ఖాళీలకు భర్తీ చేయడం లేదు. కారుణ్య నియామకాల ఊసు ఎత్తకపోవడంతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు వీధినపడుతున్నాయి. నాలుగో తరగతి ఉద్యోగాలకు తిలోదకాలిస్తున్నారు. దీంతో అసంఘటితరంగ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. ఉదారవాద విధానాల వల్ల దేశంలో 50 లక్షలకుపైగా సంఘటిత రంగంలో ఉద్యోగాలు రద్దయిపోయాయి. ప్రస్తుతం దేశంలో 94.7 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు, పని గంటలు లేవు. బోనస్, పిఎఫ్, ఇఎస్ఐ వంటి కనీస సదుపాయాలు అమలు కావడం లేదు. సమానపనికి సమాన వేతనాలు లభించడం లేదు. వేతనాల మధ్య




వ్యత్యాసం పెరుగుతోంది. కూర్చొని అజమాయిషీ చెలాయించేవారికి వేలల్లో, లక్షల్లో వేతనాలు లభిస్తే, రక్తాన్ని చెమటగా మార్చి సంపదను సృష్టిస్తున్నవారికి అర్థాకలి బతుకే గతవుతోంది. చాలీచాలని వేతనాలతో దుర్భరజీవనం గడుపుతున్న అసంఘటిత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ఎటువంటి సంక్షేమ చర్యలూ చేపట్టడం లేదు. కనీస హక్కుల కోసం, వేతనాల కోసం ఉద్యమిస్తున్న వారిపై ప్రభుత్వం దారుణమైన అణచివేతకు పాల్పడుతోంది. కార్మికుల హక్కులను కాపాడటం కోసం ఏర్పాటు చేసిన లేబరు డిపార్టుమెంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లలోకి కార్మికశాఖ అధికారులను అనుమతించడం లేదు. కార్మికుడికి కష్టం కలిగితే చెప్పుకునే దిక్కులేకుండా చేస్తున్నారు. సంఘాలను పెట్టుకుంటే విధుల్లోంచి తొలగిస్తున్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆంధ్రాలో అరుణతార వెలసిందీ మేడే నాడే..

ఆంధ్రాలో అరుణతార వెలసింది మేడే నాడే. విప్లవానికి, దేశంలో కమ్యూనిస్టు నూతన చరితకు ఊపిరిలూదిన పోరు శిఖరం పుచ్చలపల్లి సుందరయ్య జననమూ విశ్వ కార్మికులు హక్కుల పండగ చేసుకుంటున్న మేడే నాడే. ఈ రెండూ కాకతాళీయమే అయినా చరిత్రకు ఒక నూతన అధ్యాయమైంది. శ్రామికుల వెన్నుతట్టి వెన్నంటి నిలిచి హక్కుల కోసం విప్లవ నినాదం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య అడుగులు పీడిత తాడిత, బడుగుల గుండెల్లో.. జాతి చరిత్రలో చిరస్మరణీయమైనవిగా నిలిచిపోయాయి. హక్కుల కోసం ఆయన సాగించిన పోరుబాటలో మిగిల్చిన అడుగు జాడలే నేటి పోరాటాలకు వెలుగు దివ్వెలుగా ఉన్నాయి.

హక్కుల పరిరక్షణకు అందరూ ఉద్యమిద్దాం

ఎం.ఇంతియాజ్ సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి



మతోన్మాద రాజకీయాల్లో కార్మిక వర్గం మరింత చైతన్య వంతంగా పోరాటాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైంది. కార్మిక ఐక్యతను కాపాడుకోవాలి. మత విద్వేశాలను ఎండగట్టాలి. నూతన ఆర్థిక విధానంలో వచ్చిన మార్పుల ఫలితంగా కార్మికుల హక్కులు కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 సంక్షేమ బోర్డులుగా మార్చడం దుర్మార్గమైంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం గొంతు కలిపి కార్మిక చట్టాల రద్దుకు సహకరిస్తోంది. ఇటీవల పిఆర్‌సిలో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు చేసిన అన్యాయం గతంలో ఏ ప్రభుత్వము చేయలేదు. సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టులు, నిర్బంధాలతో పోరాటాలను నిర్వీర్యం చేయడం దుర్మార్గంగా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కారణంగా ఉద్యోగ, కార్మిక హక్కులు పరిరక్షించుకోవడం కోసం, దేశ సమైక్యతను కాపాడేందుకు మరింత దీక్షా పట్టుదలతో కార్మిక వర్గం ప్రతినబూనాలని మేడే నిర్వహించుకోవాలి.

చెమట చుక్కను చిందిస్తేనే...

కుదిరితే పరిగెత్తు.. ,
లేకపోతే నడువు...
అదీ చేతకాకపోతే...
పాకుతూ పో.... ,

అంతేకానీ ఒకే చోట అలా
కదలకుండా ఉండిపోకు...
ఉద్యోగం రాలేదని,
వ్యాపారం దెబ్బతినిందని,
స్నేహితుడొకడు మోసం చేశాడని,
ప్రేమించినవాళ్ళు వదిలి వెళ్ళి పోయారని...
అలాగే ఉండిపోతే ఎలా?

దేహానికి తప్ప, దాహానికి పనికిరాని
ఆ సముద్రపు కెరటాలే ఎగిసి ఎగిసి
పడుతుంటే...
తలుచుకుంటే...
నీ తలరాత ఇంతే అన్నవాళ్ళు కూడా...
నీ ముందు తలదించుకునేలా
చేయగల సత్తా నీది,
అలాంటిది ఇప్పుడొచ్చిన
ఆ కాస్త కష్టానికే తలొంచేస్తే ఎలా?
సృష్టిలో చలనం ఉన్నది ఏదీ ఆగిపోకూడదు.
పారే నది.., వీచే గాలి..., ఊగే
చెట్టు...,ఉదయించే సూర్యుడు....
అనుకున్నది సాధించాలని
నీలో కసికసిగా ప్రవహిస్తుందే
ఆ నెత్తురుతో సహా....,,
ఏదీ ఏది ఆగిపోడానికి వీల్లేదు..,
లే... బయలుదేరు...
నిన్ను కదలనివ్వకుండా చేసిన
ఆ మానసిక భాదల
సంకెళ్ళను తెంచేసుకో... ,
పడ్డ చోటు నుండే పరుగు మొదలుపెట్టు...


నువ్వు పడుకునే పరుపు...
నిన్ను చీదరించుకోకముందే
బద్ధకాన్ని వదిలేయ్...,
నీ అద్దం....
నిన్ను ప్రశ్నించకముందే
సమాధానం వెతుక్కో... ,
నీ నీడ నిన్ను
వదిలేయకముందే
వెలుగులోకి వచ్చేయ్..,
మళ్ళీ చెప్తున్నా...

కన్నీళ్ళు కారిస్తే కాదు...,
చెమట చుక్కని చిందిస్తేనే
చరిత్రను రాయగలవని తెలుసుకో..
చదివితే ఇవి పదాలు మాత్రమే,
ఆచరిస్తే... అస్త్రాలు.

– మహాకవి శ్రీ శ్రీ

సమస్యల పరిష్కారానికి సమైక్య పోరాటాలే మార్గం

కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు, కౌలు రైతులు, తాగునీటి సరఫరా కార్మికులు ఇలా అందరూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వాలను కదిలించి సమస్య పరిష్కరించుకోవాలంటే సమైక్య పోరాటాలే మార్గం. 136 సంవత్సరాల క్రితం 1886 చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం లక్షలాది మంది కార్మికులు ప్రాణాలు, రక్తార్పణం, వీరుల త్యాగాలతో మేడే సిద్ధించింది. భారత దేశంలో 1923 లో మొట్ట మొదటిసారి మద్రాస్ నగరంలో మేడే జెండాను ఆవిష్కరించారు. 136వ మేడే సంవదర్భంగా భారత దేశంలో ఉదార వాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరుగుతున్నాయి. కార్మికుల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా మత తత్వ రాజకీయాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒడిగట్టింది. దీని వల్ల దేశ సార్వభౌమాధికారానికి, దేశ ఐక్యతకు నష్టం కలుగుతోంది. కార్మిక చట్టాలు సవరించి కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు మరింత దోచిపెట్టేలా ఉన్నాయి. మతతత్వానికి వ్యతిరేకంగా ఈ మేడే సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం. రాజ్యాంగ



స్ఫూర్తికి సామాజిక న్యాయానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అసంఘటిత రంగంలో ఉన్న బీడీ, హమాలీ, ఆటో, భవన నిర్మాణ కార్మికుల కోసం పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాలను మార్పు చేసి పిఎఫ్, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ లాంటి కార్మిక సంక్షేమ చట్టాలను నిర్వీర్యం చేసింది. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, విఒఎలు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాని దుస్థితి. మనువాదాన్ని కొత్త రూపంలో అమలు చేస్తూ దళిత, గిరిజనులు, క్రిస్టియన్‌లపై దాడులు చేస్తున్నారు. వీటిని ప్రశ్నించే మేధావులను జైళ్లలో పెట్టి గొంతు నొక్కుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్‌కోడ్‌ల చట్టాన్ని స్వాగతించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒపిఎస్, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులతో అణచివేసి వారి గొంతు నొక్కుతోంది. కార్మిక సంక్షేమ చట్టాలను అమలు చేయకుండా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. తాగునీటి పథకం కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ కాంట్రాక్టర్ అమలు చేస్తే పే అండ్ అకౌంట్ ఆఫీస్ వారు బిల్లులు చేయకుండా వెనక్కి పంపుతున్నారు. కార్మిక సంక్షేమ చట్టాలు అమలు చేయకుండా పక్కన పెట్టిన దుస్థితి నెలకొంది. కనీస వేతనం సలహాబోర్డు ఏర్పాటు చేయలేదు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయని దుస్థితి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజ్యాంగ ఉల్లంఘనలు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం హక్కులను హరించే విధానాలను వ్యతిరేకిస్తూ సమైక్య పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నాం. మే డే సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తిని, హక్కులను, మన చరిత్రను కాపాడుకుంటామని అందరం ప్రతిజ్ఞ చేద్దాం.

జి.ఓబులు
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

కార్మికుల దీక్షా దినం మే డే

ఎనిమిది గంటల పని దినం, శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల త్యాగ దినం మేడే. వర్గ దోపిడీ నుంచి విముక్తి కోసం తుదివరకు పోరాడడమే మేడే నిజమైన స్ఫూర్తి. ఈ ఏడాది మేడే నాటికి దేశంలో మే డే జరుపుకుని 100 ఏళ్లు పూర్తవుతుంది. 1923లో అప్పటి మద్రాసు నగరంలో మే 1న కామ్రేడ్ ఎం.సింగరవేలు ఎర్రజెండా ఎగురవేశారు. ప్రపంచంలో ఉద్యోగాల కోసం, వేతనాల కోసం, పని చేసే చోట భద్రతపై అనేక పోరాటాలు నేటికీ కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తన అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ సామాన్య పీడిత ప్రజలపై దుర్మార్గంగా దాడి చేస్తూ వారిని బానిసలుగా మార్చాలని చూస్తోంది. ఈ పరిణామాలు వారి యొక్క బలాన్ని కాక, దుర్భర స్థితిని సూచిస్తున్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం వారి యొక్క ఆటలను కొనసాగనివ్వకుండా స్థానిక మద్దతుతో సంఘటితంగా పోరాటాలు చేయడం ద్వారా పెట్టుబడిదారీ ఎత్తుగడలను తిప్పి కొడుతున్నారు. ప్రజలలో పెరుగుతున్న బాధలపట్ల మోడీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడమేకాక, అనేక భారాలు



వేస్తోంది. కార్మికులను మతం ప్రకారం విడగట్టడమే లక్ష్యంగా ఉపాధి సంబంధాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎటువంటి హక్కులు లేకుండా దాదాపు బానిసలుగా మారుస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు అమలులో ఉన్న అన్ని చట్టాలను నిర్వీర్యం చేసే పనిలో ఉన్నారు. లేబర్‌కోడ్‌లలో మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. ఈ మే డే నాడు దృఢ సంకల్పంతో కార్మిక వర్గం పోరాటం కొనసాగించేందుకు దీక్షా బూనాలి.

వి.రాంభూపాల్
సిపిఎం జిల్లా కార్యదర్శి

మహిళా సంఘాల బలోపేతానికి కృషి



వెలుగు ఎపిఎం ముత్యాలప్ప

ప్రజాశక్తి గుడిబండ

మండల వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న సంఘాలతో పాటు మరిన్ని సంఘాల సంఖ్యను పెంచి సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని గుడిబండ మండలం వెలుగు ఎపిఎం ముత్యాలప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళల కోసం అనేకమైన సంక్షేమ పథకాలు తీసు కొచ్చిందన్నారు. వెలుగు మహిళా సంఘాల ద్వారా ప్రతి ఏటా కొట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. గుడిబండ మండల వ్యాప్తంగా 1261 గ్రామైక్య సంఘాలు ఉన్నాయని ఈ మొత్తం సంఘాల్లో దాదాపు 13 వేల మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ సంఘసభ్యులు తమ సంఘాలను సక్రమంగా నడుపుకుంటూ ప్రభుత్వం నుంచి ప్రతి ఏటా సంఘాలకు విడుదలవుతున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఈ సంఘాలను సక్రమంగా నడపడానికి సంఘంలో మహిళలు తీసుకున్న రుణాలు మళ్లీ సక్రమంగా బ్యాంకులకు చెల్లిస్తూ సంఘాలను గాడిలో పెట్టడానికి మండల వ్యాప్తంగా 7 క్లస్టర్ పరిధిలో ఏడుగురు సిసిలతో పాటు దాదాపు 61 మంది వివో యానిమేటర్లు పనిచేస్తున్నారని వివరించారు. ఈ ఏడు క్లస్టర్లలో ఉన్న సీసీల పర్యవేక్షణలో సంఘాల్లో మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా రికవరీ చేయిస్తూ సంఘాలు సక్రమంగా నడిచే విధంగా చూస్తున్నారన్నారు. ఒక ప్రక్క మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం గుడిబండ మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న తోడు, శ్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ తదితర పథకాల ద్వారా ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదేగాక మహిళా సంఘాల్లో మహిళలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తూ వడ్డీ మాఫీ చేస్తుందని అన్నారు. మహిళలను లక్షలాధికారులుగా చేయడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు వివిధ పథకాల ద్వారా మహిళా సంఘాలకు దాదాపు మూడేళ్ల కాలంలోనే రూ. 15 కోట్ల నుంచి 20 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయలను విడుదల చేస్తుందని ఆ నిధులను మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు సంఘాల్లో తీసుకున్న రుణాల నెల నెలా సక్రమంగా మళ్ళీ బ్యాంకులకు రికవరీ చేసుకుంటూ పోతే అలాంటి సంఘాలకు ప్రభుత్వం ఎంత రుణమైన ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో సంఘాలను పెంచుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి దిశలో ముందుకెళ్లాలన్నారు. చాలామంది మహిళలు సంఘాల్లో తీసుకున్న రుణాలతో తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడానికో గొర్రెలు మేకలు .బర్రెలు .పెంచుకోవడానికి ఉపయోగించుకని కంతుల వారీగా బ్యాంకులకు చెల్లించుకుంటూ ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు.

కార్మికుల కోసం ఉధృత పోరాటాలు

ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేశాం. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా తీసుకురావడం వల్ల కార్మికులు హక్కులు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. జాతీయ సంపదగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అంబానీ, అదానీ ప్రయోజనాలకు విక్రయించేశారు. దేశ భవిష్యత్తును తాకట్టు పెట్టేశారు. దేశాభివృద్ధి పేరుతో స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అప్పుల కంటే బిజెపి ప్రభుత్వం 8 ఏళ్ల పాలనలో రూ.లక్ష కోట్లు పైగా అప్పులు చేయడం శోచనీయంగా ఉంది. మోదీ అధికారంలోకి వస్తే ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చింది లేదు. మోదీ ఏకపక్ష నిర్ణయాలతో దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. కరోనా సమయంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకోలేదు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వంటి చర్యలతో అనేక సంస్థలు దివాలా తీశాయి. పెట్రోల్, డీజల్ ధరలు పెంచడం వల్ల రవాణా రంగం కుదేలైంది. కార్పొరేట్ సెక్టర్‌లకు లాభం చేకూరుతోంది. కేంద్ర వినాశకర విధానాలతో బ్యాంకింగ్, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ వంటివి కారు చౌకగా అమ్మేశారు. మతోన్మాదం చొప్పించి ప్రజల మధ్య చీలిక తెస్తున్నారు. దేశాన్ని ఆధునిక సమాజం నుంచి ఆటవిక, బానిస సమాజంలోకి నెట్టి విధానాలను తీసుకొస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా మోదీ ప్రభుత్వ విధానాలను అమలు చేస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తామన్న హామీ నాలుగేళ్లలో నిలబెట్టుకోలేదు. సమస్యలు పరిష్కరించలేదు. రెగ్యులరైజేషన్ చేయలేదు. మానసికంగా ఉద్యోగులను వేధించే చర్యలు అనుసరిస్తున్నారు. సిఐటియుగా అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు చేశాం. సిపిఎస్ రద్దు, 11వ పిఆర్‌సి అమలులో జరిగిన నష్టంపై పోరాటాలు నిర్వహించాం. కనీస వేతనాల బోర్డు ఏర్పాటు చేయలేదు. అసంఘటిత రంగంలో కార్మికులకు ఎటువంటి కార్మిక సంక్షేమ చట్టాలు అమలు కావడం లేదు. ఆటో, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు ప్రమాద బీమా సౌకర్యం లేదు. 72 పరిశ్రమలను షెడ్యూల్ రంగంలోకి



తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పారు తప్ప చేసింది శూన్యం. చాలా అసంతృప్తిలో ఉద్యోగులు, కార్మికులు ఉన్నారు. విఆపెలను రెగ్యులరైజేషన్ చేయని దుస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాజిటర్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు. స్కీం వర్కర్‌లు ఆశా, అంగన్‌వాడీ వాడీ, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు ఇలా ఆయా రంగాల వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సమాన పనికి సమాన వేతనం ఏ ప్రభుత్వ శాఖల్లో అమలు కావడం లేదు. మున్సిపల్ కార్మికులకు ఇఎస్ఐ కార్డులు, పిఎఫ్ అమలు కావడం లేదు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు 9 నెలల ఆలస్యంగా ప్రొబేషన్ డిక్లేర్ చేశారు. ఆ బకాయిలు ఇవ్వాల్సి ఉంది. ఈ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యమత్యంతో ఉధృత పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. మేడే స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేద్దాం.

ఎస్.నాగేంద్రకుమార్
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

సిఐటియు జెండా కార్మికులకు అండ

మహిళా కార్మికులకు అండగా నిలిచిన కార్మికసంఘాలు

సిఐటియు పోరాటాలతో అనేక విజయాలు


పోరాటం సందర్భంగా మాట్లాడుతున్న సిఐటియు నాయకులు(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - చిలమత్తూరు

కార్మికుల పక్షపాతిగా వారి కష్టాల్లో తోడుండే జెండాగా. సమస్యలతో సతమవుతోన్న వారికి అండగా నిలిచే కార్మిక సంఘంగా సిఐటియు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేరొందింది. సమాన పనికి సమానవేతనం అన్న నినాదం తీసుకున్న సిఐటియు అందుకోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నది. పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు ఇవ్వాలని గడిచిన ఏడాదిలో కార్మికులను కూడగట్టి పోరాటాలు జేసింది. అలాంటి పోరాటాల్లో చెప్పుకోదగినది శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు తోపు వద్ద గల టెక్స్‌పోర్ట్ గార్మెంట్స్ కార్మికుల ఉద్యమం. రెండు రోజులు పాటు నిర్విరామంగా మహిళా కార్మికులు తమ హక్కుల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేసిన ఉద్యమానికి యాజమాన్యం దిగిరాక తప్పలేదు. కొన్ని హామీలను తక్షణమే ఒప్పుకొని అమలు చేసింది. యాజమాన్యం మరిన్ని సమస్యలు పరిష్కరిస్తామని సమయాన్ని కోరి ఆమోదించి కార్మిక సంఘాన్ని కార్మికులను దొంగదెబ్బ తీసింది.

టెక్స్ పోర్ట్ గార్మెంట్స్ ఉద్యమం సందర్భంగా కార్మికులు సాధించినవి....

1.విభాగాలతో పని లేకుండా కార్మికులందరి ఆటో బస్ చార్జీలు యాజమాన్యమే పూర్తిగా భరించేందుకు ఆమోదం

2. గ్రేడింగ్ పద్ధతిలో మార్పులు 3 నెలలకొకసారి గ్రేడ్‌ల పెంపునకు ఆమోదం

3. కార్మికులకు పనిభారం తగ్గింపు, గంటకు 120 పీసులు కాకుండా 80 పీసులు ఇచ్చేందుకు ఆమోదం.

4.బోనస్ అందరికి సమానంగా ఇవ్వడానికి ఆమోదం

5. వేధించే మగసూపర్‌వైజర్లపై చర్యలు, స్థాన చలనం, అవసరమైతే తొలిగించేందుకు యాజమాన్యం ఆమోదం

6. ఆదివారం,ప్రభుత్వ సెలువు దినాల్లో పని చేయించుకుంటే ఒటితో కూడిన వేతనం ఇచ్చేందుకు ఆమోదం

7. ఇఎస్ఐ కార్డులు నేటి నుండే పంపిణీకి ఆమోదం. లీవ్‌లు దగ్గరుండి అప్లై చేయిస్తామని అంగీకారం.

8.ప్రథమ చికిత్స కేంద్రంతో పాటు మెరుగైన వైద్యసిబ్బంది, మెడిసిన్ అందుబాటులో ఉంచేందుకు ఆమోదం.

9. క్యాంటీన్ సమస్య లో భాగంగా గతంలో 25 రూపాయిలకు 300 గ్రాములు భోజనం అందించగా ఇకపై 500 గ్రాములు భోజనం అందించేందుకు ఆమోదం. ధర కూడా తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ.

10. బేబీ సిట్టింగ్‌లో ఒకే ఆయా ఉండేది, ఇకపై ఇద్దరిని నియమించి చిన్నారులకు ఆట వస్తువులు ఏర్పాటు చేస్తామని హామీ.

11. రెస్ట్ రూం సౌకర్యం ఏర్పాటు, అనారోగ్యం తో ఉన్న కార్మికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ.

12. వాష్‌రూం టీం లు ఏర్పాటు, వాటిని నిర్వహణ, పర్యవేక్షణకు ప్రతినిధుల టీంలో సభ్యులు చేర్పించేందుకు అంగీకారం.

సమయం కోరి దొంగ దెబ్బ తీసి అమలు చేయని అంశాలు...

1. వేతనాల పెంపు ఏప్రిల్ లో యధాతథం, సమ్మె కారణంగా తక్షణం పెంచే వేతనంపై యాజమాన్యంతో చర్చించి పెంచుతామని హామీ.

2.టెండేంస్ బోనస్ అందరికి చెల్లించే అంశంపై, పై యాజమాన్యంతో చర్చించి పరిష్కరిస్తామని హామీ.

3. ఒక్క రోజు గైర్హాజరు అయితే అటెండెన్స్ బోనస్ మొత్తం రూ. 1000 కట్ చేయకూడదు. ఆ రోజు కూలి మాత్రమే కట్ చేయాలనే అంశంపై హామి ఇచ్చి ఉన్నారు. అయితే వీటిని అమలు చేయలేదు.

4. హక్కుల సాధన కై కార్మిక సంఘం ఏర్పాటు చేయడంలో సిఐటియుకి పరాజయం.

సమయం కోరి అమలు చేయని అంశాలను సంఘం ఏర్పాటు చేసి వారి హక్కులను సాదించుకోవాలని కార్మికులు కాంక్షించారు. ఆమేరకు సిఐటియు కార్మిక సంఘ నాయకత్వం రంగాన్ని సిద్ధం చేసింది. అయితే ఇది గమనించిన నాయకత్వం కార్మికులలో ఐక్యతను చెడకొట్టి, పరిశ్రమ మూసేస్తామని బయపెట్టి సిఐటియు సంఘం ఏర్పాటును విఫలం చేసింది. అప్పటి వరకు వేతనాలు పెంపుకోసం పోరాటం చేసిన కార్మికులు ఉన్న పని పోతుందేమో అన్న భయంతో సంఘం ఏర్పాటు ఓటింగ్ లో పాల్గొనలేక పోయింది. దీని పలితంగా సంఘం ఏర్పాటు విఫలం అయింది. తమ ప్యాక్టరిని కాపాడుకున్నామని కార్మికులకు స్వీట్ లు పంచి యాజమాన్యం సంబరాలు చేసుకుంది.కార్మికులకు తెలియదు తమ హక్కులను కాలరాయడంతో యాజమాన్యం విజయం సాధించిందని తర్వాత కాలంలో మూడు నెలలకు కార్మికులను బాగ చూసుకున్న యాజమాన్యం మరల పని ఒత్తిడి పెంచడంతో పాటు మొదట ఉద్యమంలో ఒప్పుకున్న ఒక్కో హామిని తగ్గిస్తూ వచ్చింది. ఇప్పుడు ఏ హామిని అమలు చేయడం లేదని కార్మికులు లబోదిబోమంటున్నారు. పని చేయలేక అనేక మంది పనిని వదిలేసిన వారు ఉన్నారు.


కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న యాజమాన్యం ప్రతినిధులు (ఫైల్‌ఫోటో)

కార్మికులు కలిసివస్తే హక్కుల కోసం పోరాడుతాం

టెక్స్ పోర్ట్ గార్మెంట్స్ కార్మికులకు పని ఒత్తిడి పెరిగిపోయింది. వెట్టి చాకిరి చేయిస్తూ చాలిచాలని వేతనాలు ఇస్తున్నారు. గతంలో పోరాటం పలితంగా అంగీ కరించిన హామీలను సైతం తుంగలో తొక్కారు. పీఎఫ్, ఈఎస్ఐతో పాటు మౌలిక వసతుల కల్పనలోను యాజమాన్యం పూర్తిగా విఫలం అయింది. కార్మికులు కలిసొస్తే వారి హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తాం.



వెంకటేష్
సిఐటీయు మండల కార్యదర్శి

నాటి 'బండకొండే' నేటి 'గుడిబండ'

ప్రజాశక్తి- గుడిబండ

శ్రీకష్ణదేవరాయల కాలంలో1878లో గుడిబండ కొండను రాహుత్త మహారాజు అనే రాజు పరిపాలించే వాడని అప్పట్లో గుడిబండ 'బండ కొండ' గా పిలువబడేదని అది కాలక్రమేణా గుడిబండగా మారిందని పూర్వీకులు చెబుతున్నారు. కొండపై రాజులు పరిపాలించడానికి పెద్ద పెద్ద గుహలు, దొంగలను బంధించడానికి బందీఖానా. రాజులు యుద్ధం చేయడానికి ఉపయోగించే ఫిరంగి దళాలు. బురుజులు. 10 ఏళ్లపాటు వర్షం లేకపోయినా నీరు నిల్వ ఉండడానికి పెద్ద పెద్ద కొలనులు, నంది విగ్రహం లాంటివి నేటికీ కొండపై చెక్కుచెదరకుండా దర్శనమిస్తున్నాయి. ఇదేకొండలోని ఓ కొలనులో నిమ్మకాయ వేస్తే గుడిబండకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్నమోరుబాగల్ చెరువులో నిమ్మకాయ తేలుతున్నట్లు పూర్వీకుల వినికిడి. ఈ కొండ దాదాపు 90 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించినట్లు ఈ కొండపై దాదాపు 16 సెంట్ల విస్తీర్ణంలో రాజుల కాలంలో దేవాలయాన్ని నిర్మించి ఆ దేవాలయంలో వెలసిన మల్లేశ్వర స్వామికీ అప్పట్లో నిత్యం పూజలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కొండపై ప్రతి ఏటా శివరాత్రి పండుగ సమయంలో గ్రామస్తులు కొండపైనే భోజనాలు ఏర్పాటు చేసి కుల, మత, బేధా తేడా లేకుండా సహపంక్తి భోజనాలు చేసి రాత్రంతా అక్కడే జాగరణ చేసేవారు. ఆ సమయంలో హరికథలు, బుర్రకథలు, మల్లేశ్వర స్వామి పై పాటలు పాడుతూ రాత్రంతా కొండపైనే ఉండి ఉదయం తమ తమ ఇళ్లకు చేరుకునే వారని ప్రచారం. మహిళలు, పిల్లలు, వృద్ధులు కొండపైకి వెళ్లడానికి సరైన మెట్ల సౌకర్యం లేక కాలక్రమమైన మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజకు నోచుకోకుండా శిథిలావవస్థకు చేరుకోవడంతో గుడిబండ కు చెందిన కొంతమంది యువకులు స్పందించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కొండపైకి వెళ్లి శిథిలావవస్థకు చేరుకున్న మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని పరిశీలించి ఈ విషయాన్నిస్థానిక నాయకులు గుడిబండ పంచాయతీ మాజీ ఉపసర్పంచి జి.బి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందించి గుడిబండ గ్రామానికి చెందిన దాదాపు 30 మంది యువకులను కలుపుకొని అప్పట్లో స్థానికంగా నడుస్తున్న మైరాడ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్ కుమార్‌కు కలిశారు. దాంతో వారు స్పందించి ఆలయ అభివద్ధి కోసం తమ వంతుగా లక్షలాది రూపాయలు విరాళం అందించారు. దీంతో గుడిబండ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉత్సాహంతోకొండ కింది నుంచి కొండపైకి ఇసుక, ఇటుకలు, సిమెంటునుకొండపైకి తరలించి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చారు. ఆ తర్వాత దేవాలయానికి రంగులు విద్యుత్ సౌకర్యం తదితరవాటిని కల్పించారు. మైరాడ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్ కుమార్ గ్రామ పెద్దల సమక్షంలో దేవాలయాన్ని పున: ప్రారంభించారు. దీంతో కొండపై ఆలయాన్ని వందలాదిమంది సందర్శిస్తున్నారు. అప్పటినుండి నేటి వరకు దేవాలయంలో నిత్యం పూజలు జరిగే విధంగా ఒక అర్చకుడిని నియమించారు. ప్రస్తుతం ఈ కొండపై ఉన్న చరిత్రను తెలుసుకోవడానికి భక్తుల సందడి పెరిగిపోయింది. ఈ కొండపైకి విద్యుత్ సౌకర్యం లేక భక్తాదులు ప్రజలు ఇబ్బందులు పుడుతున్న తరుణంలో ఈ విషయాన్ని గమనించిన గ్రామ ప్రజలు అప్పట్లో గుడిబండ పంచాయతీకి సర్పంచిగాఉన్న జమ్మల బండ మంజునాథ్‌కు సమస్యను వివరించారు. అందుకు ఆయన స్పందిస్తూ కొండపైకి వెళ్లడానికి మెట్లను అనుసరిస్తూ ఇనుప స్తంభాలను నాటించి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఇలా దినదినాభివృద్ధి చెందుతూ పర్యాటకుల సందడి నెలకొంది. అప్పట్లో మంత్రిగా ఉన్న నీలకంఠాపురం రఘువీరారెడి ఈ కొండను ఎండోమెంట్ కింద నోటిపై చేసే విధంగ్గా, అప్పటి అనంతపురం జిల్లా కలెక్టర్ సోమేశ్ కుమార్‌ను ఆదేశించారు. అయితే ఇది ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు కొండపై సందర్శకుల సందడి పెరుగుతూనే ఉంది కానీ ఇలాంటి ఘన చరిత్ర కలిగిన కొండను పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోకపోవడం విచారకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి గుడిబండ కొండకు పూర్వవైభవాన్ని తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఘన చరిత్ర కలిగిన కొండను ఎండోమెంట్ కింద చేర్పించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.


గుడిబండ కొండ



శ్రీ అరుణ్ బాబు గారు
జిల్లా కలెక్టర్
శ్రీ సత్యసాయి జిల్లా



శ్రీ నరసయ్య గారు
వెలుగు పి.డి.
శ్రీ సత్యసాయి జిల్లా

మేడే శుభాకాంక్షలు

గుడిబండ మండలంలోని 1,261 గ్రామైఖ్య సంఘములోని దాదాపు 13 వేల మంది మహిళా సంఘ సభ్యులకు, సిఐటియు అనుబంధ సంఘం సభ్యులకు, కార్మికులకు, కర్షకులకు, "మేడే" శుభాకాంక్షలు తెలుపుతూ...

గుడిబండ మండలం వెలుగు సి.సి.లు వి.ఓ. ఆనిమేటర్లు



ప్రసాద్
వెలుగు ఎ.సి.
మడకశిర తాలూకా
శ్రీసత్యసాయి జిల్లా



ముత్యాలప్ప
వెలుగు ఎ.పి.ఎం.
గుడిబండ మండలం



రామాంజినేయులు
వెలుగు సి.సి.
రాళ్లపల్లి క్లస్టర్
గుడిబండ మండలం

శ్రీధర్
సి.సి.
గుడిబండ క్లస్టర్
గుడిబండ మండలం

మల్లికార్జున
సి.సి.
మోరుబాగల్ క్లస్టర్
గుడిబండ మండలం

సద్యోజాత
సి.సి.
జంబులబండ క్లస్టర్
గుడిబండ మండలం

ఆదిల్ బాషా
సి.సి.
మందలపల్లి క్లస్టర్
గుడిబండ మండలం

శాంతమ్మ
సి.సి.
కె.ఎన్.పల్లి క్లస్టర్
గుడిబండ మండలం

చౌడమ్మ
సి.సి.
ముత్తుకూరు క్లస్టర్
గుడిబండ మండలం

తిప్పమ్మ
మండల సమైఖ్య సంఘం
ప్రెసిడెంట్
గుడిబండ మండలం



కె.గంగభూషణ
వి.ఓ. ఆనిమేటర్ల అధ్యక్షులు
స్వర్ణ సమైఖ్య సంఘం, గుడ్డదహళ్లి
గుడిబండ మండలం

సుజాత
వి.ఓ. ఆనిమేటర్
చందన సమైఖ్య సంఘం,
గుడిబండ, గుడిబండ మండలం

వి.నాగరాజు
వి.ఓ. ఆనిమేటర్
స్వాతి సంఘం, పిఎన్ పాళ్యం
గుడిబండ మండలం

విశ్వేశ్వరయ్య
వి.ఓ. ఆనిమేటర్
నవభారత్ సంఘం, నాచేపల్లి
గుడిబండ మండలం

జె.శివన్న
వి.ఓ. ఆనిమేటర్
అంజలి సంఘం, మైనగానపల్లి
గుడిబండ మండలం

సునీత
వి.ఓ. ఆనిమేటర్
శ్రీనందీశ్వర సంఘం,
మైనగానపల్లి, గుడిబండ మండలం

తిప్పస్వామి
వి.ఓ. ఆనిమేటర్
ధనలక్ష్మి సంఘం, కల్లురొప్పం,
గుడిబండ మండలం

బి.టి.రాజన్న
వి.ఓ. ఆనిమేటర్
అంబేద్కర్ సంఘం, శంకరగల్లు
గుడిబండ మండలం

బి.హనుమంతరామప్ప
వి.ఓ. ఆనిమేటర్
శారద సంఘం, శంకరగల్లు
గుడిబండ మండలం

పి.హెచ్.బాబు సాబ్
వి.ఓ. ఆనిమేటర్
శ్రీలక్ష్మి సంఘం, రాళ్ళపల్లి
గుడిబండ మండలం



రంగ దామప్ప
వి.ఓ. ఆనిమేటర్
కావేరి సంఘం, సింగేపల్లి
గుడిబండ మండలం

నాగరాజు
వి.ఓ. ఆనిమేటర్
మార్గదర్శి సంఘం
గుడిబండ, గుడిబండ మండలం

నరసింహమూర్తి
వి.ఓ. ఆనిమేటర్
కల్పతరు సంఘం, ఫళారం
గుడిబండ మండలం

సురేష్
వి.ఓ. ఆనిమేటర్
వెన్నెల సంఘం, మోపురుగుండు
గుడిబండ మండలం

మంజునాథ్
వి.ఓ. ఆనిమేటర్
జ్యోతి సంఘం, ముత్తుకూరు
గుడిబండ మండలం


పి.వీరభద్రప్ప
వి.ఓ. ఆనిమేటర్
జ్యోతిలక్ష్మి సంఘం, మద్దనకుంట
గుడిబండ మండలం

ఎస్.అనిత
వి.ఓ. ఆనిమేటర్
శ్రీకృష్ణదేవరాయ సంఘం, మేకలగట్ట
గుడిబండ మండలం

లలితమ్మ
వి.ఓ. ఆనిమేటర్
సౌమ్య సంఘం, కొంకల్లు
గుడిబండ మండలం

కె.సి.నాగరాజు
వి.ఓ. ఆనిమేటర్
నేత్రావతి సంఘం, గొల్లహట్టి
గుడిబండ మండలం

రామాంజప్ప
వి.ఓ. ఆనిమేటర్
విజయ సంఘం, జంబులబండ
గుడిబండ మండలం



లత
వి.ఓ. ఆనిమేటర్
రాఘవేంద్ర సంఘం, జంబులబండ
గుడిబండ మండలం

లక్ష్మీనరసమ్మ
వి.ఓ. ఆనిమేటర్
అరణ్యజ్యోతి సంఘం, కేకాతి
గుడిబండ మండలం

మంజుల
వి.ఓ. ఆనిమేటర్
వరలక్ష్మి సంఘం, బూదిపల్లి
గుడిబండ మండలం

నాగరాజు
వి.ఓ. ఆనిమేటర్
కల్పన సంఘం, రామయ్యనహట్టి
గుడిబండ మండలం

ఎస్.లక్ష్మమ్మ
వి.ఓ. ఆనిమేటర్
భాగ్యలక్ష్మి సంఘం, కె.డి.పాళ్యం
గుడిబండ మండలం

బి.భాగ్యమ్మ
వి.ఓ. ఆనిమేటర్
ప్రగతి సంఘం, మందలపల్లి
గుడిబండ మండలం

హనుమంతరెడ్డి
వి.ఓ. ఆనిమేటర్
మానస సంఘం, ఎస్.రాయాపురం
గుడిబండ మండలం

కె.రత్నమ్మ
వి.ఓ. ఆనిమేటర్
శ్రీసాయి సంఘం, శంకరగల్లు
గుడిబండ మండలం

బి.మాళమ్మ
వి.ఓ. ఆనిమేటర్
పావని సంఘం, బైరేపల్లి
గుడిబండ మండలం

రమేష్
వి.ఓ. ఆనిమేటర్
అంబికా సంఘం, పూజారిపల్లి
గుడిబండ మండలం



జ్యోతమ్మ
వి.ఓ. ఆనిమేటర్
ప్రతిభా సంఘం, మందలపల్లి
గుడిబండ మండలం

వి.సయ్యద్‌వలి
వి.ఓ. ఆనిమేటర్
కీర్తి సంఘం, సిసిగిరి
గుడిబండ మండలం

బిసజాక్షి
వి.ఓ. ఆనిమేటర్
జయపద్మ సంఘం, తిమ్మలాపురం
గుడిబండ మండలం

మూర్తి
వి.ఓ. ఆనిమేటర్
శ్రీ ఆంజనేయ సంఘం, వీరజ్జనపల్లి
గుడిబండ మండలం

నిర్మల
వి.ఓ. ఆనిమేటర్
యశోద సంఘం, తాళికెర
గుడిబండ మండలం

వెంకటేష్
వి.ఓ. ఆనిమేటర్
మౌనిక సంఘం, కెజిఎన్ పాళ్యం
గుడిబండ మండలం

మారన్న
వి.ఓ. ఆనిమేటర్
భూమిక సంఘం, దేవరహట్టి
గుడిబండ మండలం

సుందరమ్మ
వి.ఓ. ఆనిమేటర్
ఝాన్సీ లక్ష్మి సంఘం, ఎస్ఎస్‌గుండ్లు
గుడిబండ మండలం

నరసింహమూర్తి
వి.ఓ. ఆనిమేటర్
సరోజినీదేవి సంఘం, మోరుబాగల్
గుడిబండ మండలం

రాఘవేంద్ర
వి.ఓ. ఆనిమేటర్
పవిత్ర సంఘం, కరికెర
గుడిబండ మండలం